Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 96 విశాఖపట్నం, 20 జనవరి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

లోక్ నాయక్ ఫౌండేషన్‌చే నేడు పురస్కారాల ప్రదానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): యన్.టి.ఆర్. 28వ వ్యుత్థితి, మరియు ఎ.యన్.ఆర్ శత జయంతి కార్యక్రమాలను పురస్కరించుకొని లోక్ నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలు చేసిన పలువురు ప్రముఖులకు జీవనసాఫల్య అవార్డులను ప్రదానం చేస్తామని లోక్ నాయక్ ఫౌండేషన్ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మిప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏయూ హిందీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు రుషికొండ బీమిలి బీచ్ రోడ్ లోని ఏ1 గ్రాండ్ కన్వెన్షన్లో ఈ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 'పద్మభూషణ్' గ్రహీత, పూర్వ కేంద్రమంత్రివర్యులు ప్రముఖ సినీ హీరో 'మెగాస్టార్' డా. కొణిదెల చిరంజీవి, సభాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయ మూర్తి జస్టిస్ ఆకుల శేషాయి, గౌరవ అతిథులుగా

(మిగతా 2లో)

జగన్ కేసుల విచారణలో జాప్యంపై సుప్రీం అసహనం

ఏపీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ కింది కోర్టుల్లో నత్తనడకన సాగుతుండటం, పందల సంఖ్యలో వాయిదాలు పడుతున్న నేపథ్యంలో దీన్ని ఇతర రాష్ట్రాల హైకోర్టులకు బదిలీ చేయాలని కోరుతూ వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు ఇవాళ విచారించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు.. దర్యాప్తు సంస్థ అయిన సీబీఐకి పలు ప్రశ్నలు వేసింది. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకునేందుకు సుప్రీంకోర్టు సంసిద్ధత వ్యక్తం చేసింది.

వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ నత్తనడకన సాగుతుండటంపై సుప్రీంకోర్టు ఇవాళ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇందుకు గల కారణాలపై సీబీఐని ఆరా తీసింది. అయితే సీబీఐ మాత్రం తమకేం సంబంధం లేదంటూ క్లారిటీ ఇచ్చేసింది. దీంతో దిగువ కోర్టుల్లో ఈ కేసుల విచారణ ఆలస్యమైతే సీబీఐకి సంబంధం లేదా అని ప్రశ్నించింది. అయితే తెలంగాణ హైకోర్టు ఇప్పటికే సుమోటోగా ఈ వ్యవహారంపై విచారణకు సిద్ధమైన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఏప్రిల్ కు విచారణ వాయిదా వేసింది.

అయితే ఇవాళ సుప్రీంకోర్టులో జరిగిన విచారణలో న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అటు సీబీఐకి, ఇటు జగన్ తరపున లాయర్ నిరంజన్ రెడ్డికి కీలక ప్రశ్నలు వేశారు. జగన్ కేసుల ఆలస్యంపై

(మిగతా 2లో)

"ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్" లో పాల్గొనండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ శుక్రవారం నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దే నేపథ్యంలో, ఎకో వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా "ఎకో -వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్" కార్యక్రమాన్ని జనవరి 21వ తేదీన ఉదయం 8 గంటలకు పోర్ట్ స్టేడియం లో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్ నందు రేంజర్ పార్క్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుచున్నదని, ఆసక్తి కల ఔత్సాహిక చిత్రకారులు జీవీఎంసీ ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొని నగదు బహుమతులను గెలుపొందగలరని జీవీఎంసీ కమిషనర్ సిఏం.సాయికాంత్ వర్మ

(మిగతా 2లో)

మిలాన్ - 2024 ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఫిబ్రవరి 19 నుంచి విశాఖపట్నం వేదికగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకల ఏర్పాట్ల నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలపై నేవీ, పోలీసు, వివిధ విభాగాల అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. పరేడ్ జరిగే బీచ్ రోడ్డే కాకుండా ఇతర ప్రాంతాలను సందర్శించి అవసరాలను గుర్తించారు. మెయిన్ రోడ్డు వైపు, బీచ్ వైపు చేపట్టాల్సిన చర్యలపై చర్చించుకున్నారు. సామాన్య పౌరులు రాక, పార్కింగ సదుపాయం, రబుల్ బారికేడింగ్, మెన్ బారికేడింగ్, ఎల్.ఈ.డి. స్క్రీన్లు, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్లపై సమీక్షించుకున్నారు.

డీసీపీలు శ్రీనివాసరావు, ఆనంద రెడ్డి, తూర్పు నావికాదళ ప్రధాన కేంద్ర డిప్యూటీ నేవల్ ప్రాపోస్ట్ మాస్టర్, కమాండర్ ఎట్ ఆర్మ్స్ ఉదయ్ అగర్వాల్, జువీఎస్ కళింగ ఎగ్జిక్యూటివ్ అధికారి, శేషసాయి దివాకర్ శంకర్, ఏడీసీపీలు, పలువురు ఏసీపీలు, ర.భ. శాఖ డీసీ పణీశ్వరరావు, నమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరామ్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులు ఏర్పాట్లు చేయాల్సిన ప్రాంతాలను

(మిగతా 2లో)

ఏపీ సీఎంకు రాములవారిమీద భక్తి లేదు : విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్ర ప్రదేశ్‌లో హిందువుల మనోభావాలు కాపాడవలసిన బాధ్యత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఉంది. 500 వందల సంవత్సరాల పాటు వలితంగా ఏర్పడిన రామమందిరం ప్రారంభోత్సవానికి సెలవు ప్రకటించకుండా ఉండడము అన్యాయం అని అన్నారు. 22న తప్పనిసరిగా సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 7వేల మంది స్వామిజీలు,ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొంటున్నారు. 23వలు తర్వాత మీరు ఎలాగో అధికారం కోల్పోతారు.

(మిగతా 2లో)

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, వర్కుషేక్ ఇంజనీర్లు, కార్యనిర్వాహక

(మిగతా 2లో)

నేటి నుండి ఎయూ వీసీగా మళ్ళీ ప్రసాద్ రెడ్డి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్రవిశ్వవిద్యాలయ ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపచేసిన మనల ఆయన సొంతం. విద్యార్థులే తన కుటుంబం అంటూ వారి అభ్యున్నతే తనకు ప్రధానమని విశ్వసించిన నిస్వార్థ ఆచార్యులాయన. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి క్షణం వర్సిటీ ప్రగతికే వెచ్చించిన వ్యక్తిత్వం. విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను ఇనుమడింపచేస్తూ నవ్య ఆలోచనలతో పనిచేస్తూ, నూతన ప్రాజెక్టులను నిర్వహిస్తూ విశ్వవిద్యాలయ ప్రగతికి బాటలు వేసిన అసామాన్యులు ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి. రెండవ పర్యాయం ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా శనివారం ఉదయం 10 గంటలకు ఏయూ పరిపాలనా భవనంలో పీసీ కార్యాయం నుంచి ఆయన బాధ్యతలను చేపట్టి, సేవలు కొనసాగిస్తారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో నాక్ డబుల్ ప్లస్ గ్రేడిని సాధించింది. దీనితో పాటు 3.74 సిజిపిఏతో నరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆచార్యుల కొరత ఉన్న సమయంలో కూడా ఏయూ ఇంతటి విశిష్ట ర్యాంకింగును సాధించడం జాతీయ స్థాయిలో తొలి మూడు విశ్వవిద్యాలయాలలో ఒకటిగా ఏయూని నిలపడం వెనుక ఆచార్య ప్రసాద రెడ్డి నాలుగు సంవత్సరాల అవిశ్రాంత కృషి ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలే కాకుండా, కేంద్రీయ విశ్వవిద్యాలయాల కంటే మెరుగైన స్కోర్ ఏయూ సాధించడం నర్వసాధారణ విషయం కాదు. ప్రజాశీకాబద్ధంగా ఏయూలో జరిగిన అభివృద్ధిని స్వయంగా పీక్షించిన నాక్ కమిటీ చైర్మన్‌తో సహా సభ్యులు వర్సిటీ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి కార్యక్రమాలను కొనియాడారు. అదే విధంగా నాక్ గుర్తింపు ఏయూకు 2030 వరకు వర్తిస్తుందని నాక్ పేర్కొంది.

కోవిడ్ వంటి విపత్కర సమయాలో సైతం సకాలంలో పరీక్షలు పూర్తిచేసి, వలితాలను నిర్దేశిత సమయం కంటే ముందుగానే అందించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలను పెంచాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్లేస్‌మెంట్ అధికారులను నియమించి, ఇంజనీరింగ్‌తో సమానంలో ఆర్ట్స్, సైన్స్ కోర్సుల విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్‌ను కల్పించి మానవ ఒనరుకికి నాంది పలికారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్లేస్‌మెంట్ లెటర్స్‌ని అందించి వేలాదిమంది కుటుంబాలలో సంతోషాలను నింపారు. ఈ సంవత్సరం అత్యధికంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని 84.5 లక్షల వేతనంతో ఉద్యోగం సాధించడం వర్సిటీలో మరొక రికార్డుగా నిలుస్తోంది.

-పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను మరింత చేరువ చేసే విధంగా వర్సిటీ పీసీగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ల సంఖ్య రెట్టింపు చేసారు.

-విద్యార్థులను అవిష్కర్తలుగా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏయూ-నాస్కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రారంభించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గతంలో లేని విధంగా సొంతంగా ఒక స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ ఆ హాబీను తీర్చిదిద్దారు. నేడు 150కి పైగా స్టార్టప్ సంస్థలు ఇక్కడ నుంచి సేవలు అందిస్తూ వేలాదిమంది యువతకు ఉపాధిని సైతం అందిస్తున్నాయి.

-ఫార్మా రంగంలో స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రంగా ఎలివేటను తీర్చిదిద్దారు. అంతర్జాతీయ విద్యార్థులను ఏయూకు స్వాగిస్తూ నిర్వహిస్తున్న ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబి), అవంతి ఫీడ్స్ సంస్థ సహకారంతో ఏర్పాటైన ఏయూ-అవంతి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైరైన్ సంబంధిత రంగాలలో విశిష్ట పరిశోధనలు జరుపుతూ ఈ రంగానికి అవసరమైన నిపుణులను తీర్చిదిద్దే ప్రక్రియలో నిజయవంతంగా పనిచేస్తోంది.

-ఆర్ఐఎన్ఎల్ సహకారంలో హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో బయోఆర్ట్ ఇక్యుబేషన్ కేంద్రాన్ని, ఏయూ పూర్వ విద్యార్థి రవికిరణ్ స్థాపించిన టికాబ్స్-ఇ జీవశాస్త్ర సంబంధ పరిశోధనలు, అవిష్కరణలు చేస్తూ విద్యార్థులు పేటెంటలు సాధించే దిశగా పనిచేస్తోంది.

-జియో ఇంజనీరింగ్‌కు పెరుగుతున్న అంతర్జాతీయ ప్రాధాన్యతను ముందుగానే గుర్తించి జియో ఇంజనీరింగ్ విభాగాన్ని పటిష్టం చేస్తూ, సింగపూర్‌కి చెందిన సంస్థతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని దాదాపు రూ 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ విభాగం ఇప్పటికే అంతర్జాతీయ ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహిస్తోంది.

-సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టిపిఐ) సంయుక్తంగా ఏయూతో ఇంక్యుబేషన్, స్టార్టప్ సెంటరని

(మిగతా 2లో)

విశాఖ నగర ప్రజలపై వందల కోట్ల భారం మోపుతున్న టోల్ మాఫియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ నగరం నడిబొడ్డున వున్న నాలుగు లైన్ల రహదారి విశాఖ వానులను నిలువు దోపిడీ చేసేస్తుంది. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకూ విశాఖ నగరంలో నుంచి 2000 సంవత్సరంలో 62 కోట్ల రూపాయలతో జాతీయ రహదారుల సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) నిర్మించిన ఈ రహదారి పేరిట టోల్ మాఫియా ఇప్పటికే వేల కోట్ల రూపాయలను వసూలు చేసింది.ఇంకా చేస్తూనే వుంది. ఎన్ హెచ్ ఏ ఐ విశాఖ నగరంలో నుంచి వెళ్లే ఈ రహదారికి ప్రత్యామ్నాయంతో ఆనందపురం నుంచి అనకాపల్లి వరకూ పెందుర్తి మీదుగా కొత్త రహదారిని నిర్మించింది.అందులో రెండు టోల్ గేట్లను ఏర్పాటు చేసి అక్కడ వసూలు ప్రారంభించింది. దానినే జాతీయ రహదారిగా గుర్తించి

(మిగతా 2లో)

సీరం ఇనిస్ట్యూట్ తయారుచేసిన సెర్వవాక్ వ్యాక్సిన్ తో గర్భాశయ క్యాన్సర్ కి అడ్డుకట్ట

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారుచేసిన మొట్టమొదటి హెచ్ పి వి వ్యాక్సిన్ సెర్వవాక్‌తో గర్భాశయ క్యాన్సర్ కి అడ్డుకట్ట వేయవచ్చని వలువురు వైద్యులు పేర్కొన్నారు. గర్భాశయ క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీనికి సెర్వవాక్‌హెచ్‌పి వ్యాక్సిన్ తో అడ్డుకట్ట వేయచ్చని వెల్లడించారు.

ప్రపంచ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాలుగా గర్భాసి క్యాన్సర్ కొనసాగుతోందన్నారు. ప్రతి సంవత్సరం, వేలాది మంది మహిళలు ఈ వ్యాధితో తమ జీవితాలను కోల్పోతుండటం జరుగుతుందన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, హ్యూమన్ పాపిల్లోమావైరస్ (హెచ్ పీవి) టీకా రూపంలో సెర్వవాక్ వెలుగులోకి వచ్చిందన్నారు. గర్భాశయ క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాటంలో ఒక కొత్త శకానికి ఇది సంకేతం అన్నారు. తొలి హెచ్‌పీవి వ్యాక్సిన్ సెర్వవాక్ కేవలం నివారణ చర్య కాదని, ఇది చాలా కాలంగా మానవాళిని పీడిస్తున్న వ్యాధి గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉండేందుకు తోడ్పడుతుందని ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశపు మొట్టమొదటి HPV వ్యాక్సిన్ అయిన సెర్వవాక్‌ను సెరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేస్తోంది.

గర్భాశయ క్యాన్సర్, మహిళల ఆరోగ్యంలో అత్యంత బలీయమైన విరోధులలో ఒకటిగా దీర్ఘకాలంగా ఉందని, దీనికి హెచ్‌పీవి వ్యాక్సిన్ తో అడ్డుకట్ట వేయచ్చని వలువురు ఆరోగ్య రంగ నిపుణులు వెల్లడించారు. గర్భాశయ క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా సెరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాలుగా కొనసాగుతోందన్నారు.

రాష్ట్రంలో గాలి మారుతోంది

టీడీపీ అధినేత చంద్రబాబు తిరుపతి జిల్లా వెంకటగిరిలో రా కదలిరా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... రా కదలిరా అని పిలుపునిస్తే వెంకటగిరి గర్జించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గాలి మారుతోందని అన్నారు. వచ్చేది తమ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరని, రాష్ట్రంలో ఏ ఒక్క రైతు అయినా బాగున్నాడా? ఏ ఒక్క నిరుద్యోగికైనా ఉద్యోగం వచ్చిందా? ఏ మహిళలైనా ఆనందంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. కనీసం సంక్రాంతి కూడా చేసుకోలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇవాళ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు సెంచమని అడిగే పరిస్థితిలో కూడా లేరని, ఒకటో తారీఖునే జీతం వస్తుందా, లేదా అనే ఆందోళనలో ఉన్నారని చంద్రబాబు వివరించారు. అడిగితే జైలుకు పంపుతారు కాబట్టి, అడగకుండా రాజ పదే పరిస్థితికి వచ్చారని వ్యాఖ్యానించారు.

జగన్ ను ఓడించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తుగ్లక్ పరిపాలనపోయిందని అన్నారు. ఈ ముఖ్యమంత్రి వెయ్యి తప్పులు చేశారని, ఈ సీఎంను ఇంకా భరించాలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో వ్యాపారులు కూడా కష్టాలు ఎదుర్కొంటున్నారని... రాష్ట్రంలో ఏ కులం వారూ బాగా లేరని, ఇక్కడ రెడ్డు కూడా ఉన్నారని, వారి పరిస్థితి కూడా బాగా లేదని అన్నారు. ఏ మతం వారైనా, ఏ ప్రాంతం వారైనా బాగున్నారా... అందరూ మునిగిపోయారు అంటూ చంద్రబాబు ప్రసంగించారు.



శనివారం 20-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : శు. దశమి రా. 10.15
నక్షత్రం : కృత్తిక ఉ. 05.37
వర్జ్యం : సా. 05.18 ల 06.51

మినీహూర్‌లో మళ్లీ మొదలైన హింస.. ఏడుగురి మృతి

గత కొన్ని రోజులుగా ప్రశాంతంగా ఉన్న మణిపూర్‌లో హింస మళ్లీ మొదలైంది. బిష్ణుపూర్ జిల్లాలో మరో నలుగురు హత్యకు గురయ్యారు. వీరిలో కలుపుకొని తాజా హింసలో మృతి చెందిన వారి సంఖ్య ఏడుకు చెరిగింది. వీరిలో ఇద్దరు పోలీసులు కూడా ఉన్నారు. మోరే గ్రామంలో సాయంత్ర మిలిటెంట్లు వీరిని కాల్చి చంపారు. మరో గ్రామంలో దుండగులతో జరిగిన ఎదురుకాల్పుల్లో విలేజ్ వలంటీర్ మృతి చెందారు.

రిజర్వేషన్ విషయంలో కుకీలు, మెయిటీలకు మధ్య రేకెత్తిన అల్లర్లతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో ఇటీవల జరిగిన ఘర్షణల్లో 175 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఆ తర్వాత కొన్ని రోజులపాటు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో మళ్లీ ఘర్షణలు మొదలయ్యాయి. తాజాగా గత 48 గంటల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తాజా ఘర్షణల నేపథ్యంలో ప్రజలు భయంభయంగా గడుపుతున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

లోక్ నాయక్ ఫౌండేషన్‌నే నేడు పునరుద్ధారణ ప్రదానం

'పద్మభూషణ్' సత్కార గ్రహీత, పూర్వ హోం కార్యదర్శి, ప్రధానమంత్రి సలహాదారులు బివిఎస్ కె.పద్మనాభయ్య, విజ్ఞాన్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ లావు రత్తయ్య, ఏపీ మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ నాయక్ ఫౌండేషన్ గత 19 సంవత్సరాలుగా యన్.టి.ఆర్. పుణ్యతిథి రోజున 2 లక్షల రూపాయల నగదుతో ప్రదానం చేసే సాహిత్య పురస్కారం యండమూరి వీరేంద్రనాథ్ కి ఈ ఏడాది ప్రదానం చేస్తామన్నారు. తాము ప్రతి ఏటా ఇచ్చే జీవిత సాఫల్య పురస్కారాలు ముగ్గురు ప్రముఖులకు ప్రదానం చేస్తామన్నారు. బెంగళూరు తెలుగు సమాజ్ అధ్యక్షులు రాధాకృష్ణంరాజు, ప్రఖ్యాత మనోవైద్యుడు డాక్టర్ ఇంద్ర రామసుబ్బారెడ్డి, అంతర్జాతీయ పర్యటన శాఖ నివులు, కవి విల్సన్ సుధాకర్ తుల్లుమిల్లి ప్రముఖులకు తమ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారాలు ప్రదానం చేస్తామన్నారు. వీరికి తలా 50 వేల రూపాయల నగదు బహుకరించి సత్కరిస్తామన్నారు. గతంలో తమ ఫౌండేషన్ పురస్కారాలను ప్రముఖ రచయిత్రి మాలతీచందూర్ దంపతులకు, బొయి భీమన్న, వాసిరెడ్డి సీతాదేవి, కాశీపట్నం రామారావు, రావూరి భరద్వాజ, ఆచర్య సోమసుందరం, సి.వి. సుబ్బన్న శాస్త్రవాని, వంగూరి చిట్టెజ్రాజు, జానపద్ హనుమద్భాజ్జి, గరికపాటి నరసింహారావు, ఓల్గా, గొల్లపూడి మారుతీరావు, గోరేటి వెంకన్న, మీగడ రామలింగస్వామి, అంచశయ్య నవీన్, 'ఎమెస్కో' విజయ కుమార్, కత్తి పద్మారావు, తణికెళ్ళ భరణి, చేమూరి బలరాం కు ప్రదానం చేశామన్నారు. అలాగే తమ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారాలను సుంకవల్లి రాజ్యలక్ష్మి, దేసిలో నిగర్ (ఫ్రాన్స్), పిరెళ్ళ రాజేశ్వరరావు (కెనడా), చివుకుల ఉపేంద్ర (అమెరికా), మంగళంపల్లి బాలమురళీకృష్ణ, డాక్టర్ లావు రత్తయ్య (విజ్ఞాన్ విద్యాసంస్థలు), చేమూరి బలరాం (స్వాతి), కుచిభొట్ల ఆనంద్, కోసూరు సత్యనారాయణ, డాక్టర్. గని భాస్కర్‌రావులకు ప్రదానం చేశామన్నారు. ఈ వేలిళ్లరుల సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు నల్ల బాబయ్య, శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ కేసుల విచారణలో జాప్యంపై సుప్రీం అసహనం

దర్యాప్తు సంస్థగా సీబీఐకి సంబంధం లేదని ఎలా చెప్తారని జస్టిస్ నంబీవ్ ఖన్నా ప్రశ్నించారు.

అలాగే రమురామరాజు దాఖలు చేసిన ఈ పిటిషన్ పై విచారణ ముగించాలని, తెలంగాణ హైకోర్టు విచారణ పూర్తయ్యే వరకూ 3 నెలల గడువు ఇవ్వాలని జగన్ లాయర్ నిరంజన్ చేసిన విజ్ఞప్తిపై స్పందిస్తూ..సమయం ఇచ్చినా ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. దీనిని తెలంగాణ హైకోర్టు ఇచ్చే ఆదేశాల ఆధారంగా స్పందిస్తామన్నారు.

"ఎకో వైబ్రాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్" లో పాల్గొనండి

పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

విశాఖ నగరంలో ప్రజలు అందరూ ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో జీరో ప్లాస్టిక్ , ఎకో జీరో పొల్యూషన్ అనే బలు అంశాల నందు అవగాహన కలిగి విశాఖ నగర అభివృద్ధికి సహకరించినట్లయితే మన నగరం పర్యావరణహితమైన పరిపూర్ణ విశాఖ నగరం గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రజల అవగాహనకు స్పృహను సంస్థలను చైతన్య పరుస్తూ ఎకో వైబ్రాగ్ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు జివిఎంసీ నిర్వహిస్తూందని తెలిపారు.

ఈ కార్యక్రమాలలో భాగంగా జనవరి 21 ఆదివారం ఉదయం 8 గంటలకు నేషనల్ హైవేకు సమీపాన పార్క్ స్టేడియం లో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కమ్యూనిస్ నందు ఎకో వైబ్రాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ను రన్ రేంజర్ ఫోర్ స్పృచ్చంద సంస్థ భాగస్వామ్యంతో జీవీఎంసీ నిర్వహించడం జరుగుచున్నదని, ఈ కాంటెస్ట్ లో 15 సం..ల వయసు లోపు వారు జూనియర్ గ్రూప్ లో, 15 సంవత్సరాల పైబడిన వారు సీనియర్ గ్రూప్ లో పాల్గొనవచ్చని, సీనియర్ గ్రూప్ నందు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 25, 15, 10 వేల రూపాయల నగదును, జూనియర్ గ్రూప్ నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 15,10,7 వేల రూపాయల నగదును , మరియు రెండు గ్రూపులలో 50 మందిని ఎంపిక చేసి ప్రొత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

కావున , చిత్రలేఖనంపై ఆసక్తి కల విద్యార్థినులు వారి సృజనాత్మకతను వెలికి తీసి, ఎకో వైబ్రాగ్ కు సంబంధించిన అంశాలను జోడిస్తూ అద్భుతమైన చిత్రాలను వేసి ఎకో వైబ్రాగ్ అభివృద్ధికి సహకరించుటకు జనవరి 20వ తేదీలోగా ఉచితంగా పేర్లను నమోదు చేసుకొని ఈ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొనాలని, పేర్లను నమోదు చేసుకునేందుకు సూచించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకోవచ్చని, వివరాల కొరకు జివిఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా స్పచ్చంద సంస్థ ప్రతినిధులను 9000086861 / 8555058575 మొబైల్ నెంబర్ నందు సంప్రదించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

మిలాన్ - 2024 ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

సందర్శించారు.

ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాసరావు, తూర్పు నావికాదళ డిప్యూటీ ఫ్లాస్టాఫ్ మార్షల్, కమాండర్ ఎట్ అర్మ్స్ ఉదయ్ అగార్వాల్ ఇతర అధికారులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎన్.సి.బి. (నేవల్ కోస్టల్ బ్యాటరీ) నుంచి ఆర్.కె. బీచ్ వరకు ఆలాగే ఉడా పార్కు జంక్షన్ నుంచి ఆర్.కె. బీచ్ వరకు రోడ్డుకు ఇరువైపులా డబుల్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని నేవీ అధికారులకు సూచించారు. అదే విధంగా బీచ్ ప్రాంతంలో మెస్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ర.భ. శాఖ అధికారులకు చెప్పారు. సామాన్య పౌరులు వేచి ఉండేందుకు అవసరాల బాక్సులు ఏర్పాటు చేయాలని, అక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఉంచాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించిన వారు గతంలో మాదిరిగా ఏపీఐఐసీ గ్రౌండ్ లో ఏపీసీ పార్కింగ్ సదుపాయం కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఏయూ మైదానంలో ఇతర వాహనాల పార్కింగ్ నిమిత్తం ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు, సూచనలు చేసేందుకు అనువుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏయే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు సూచించారు. తాగునీటి సదుపాయం, బయోటాయిలెట్ల వసతి కల్పించాలని చెప్పారు. ఎన్.సి.బి., గోకుల్ పార్కు, పిరల్ పార్కు, ఆర్కే బీచ్, విశ్రాంతి పంక్షన్ హాలు, పామ్ బీచ్ వద్దనున్న మైదానాల్లో అధికారులు పరిశీలించారు.

ఏపీ సీఎంపై రామువాకాముడి భక్తి లేదు : భక్తుమూర్ రాజు

రాష్ట్రం మొత్తం దొంగ ఓట్ల పై కేంద్ర ఎన్నికల కమిషన్ కు వినతిపత్రం సమర్పించాము. ముఖ్యమంత్రి జగన్ కు 17 సీట్లు కూడా రావు. వైసీపీ పార్టీ నామరూపాలు లేకుండా పోయే అవకాశం వుంది. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలు నుంచి దోచుకున్న సొత్తుతో ఎన్నికలకు పోటీ చేయడానికి సిద్ధమయ్యారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

ఇంజనీర్తో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. ఇప్పటికే బెండరు పిలిచిన పనులు సంబంధిత కాంట్రాక్టర్లు చే ప్రారంభించి నిర్ణీత సమయానికే పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులలో రాజీ లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో ఇప్పటికే చాలా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగినవని వాటిని ప్రారంభించవలసి ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లు వే వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

నేటి నుండి ఎయూ వీసీగా మళ్ళ ప్రసాద్ రెడ్డి

వృద్ధి చేస్తాంది. దాదాపు రూ 67.5 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తాంది.

స్కిల్ సెంటర్ లాక్ సంస్థతో అత్యధిక వేతనాలు, ఉపాధిని కల్పించే ఆడియో ఇంజనీరింగ్ సంబంధిత కోర్సులను నిర్వహించే కోర్సులను, రికార్డింగ్ స్టూడియో వంటి అధువాత వసతులతో అందిస్తూ, సమర్థవంతంగా సేవలు అందిస్తాంది.

భవిష్యత్ అవసరాలు, అవకాశాలను గుర్తించి యువతను నడిపిస్తూ ఫుడ్ టెక్నిం, ఇంక్యుబేషన్ కేంద్రం ఏయూలో ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఏపీ ఫుడ్ సాసైటీ రూ 5 కోట్లు వినిధినిచ్చం మంజూరు చేసింది. దీనిలో భాగంగా ఐదు సంవత్సరాల ఫుడ్ టెక్నాలజీ కోర్సును ప్రారంభించి, నిర్వహిస్తాంది.

వర్సిటీలో చదువుతున్న విద్యార్థులతో పాటు, అనుబంద కళాశాలల, ఉత్తరాంధ్ర యువతకు ఉపాధిని కల్పించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థి అమల్ రాజ్ తాను చదువుకున్న వర్సిటీకి సేవ చేయాలనే ఉద్దేశంతో స్థాపించిన డిజిపాక్ సంస్థకు ఏయూలో స్థానం కల్పించారు. వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా శిక్షణ అందిస్తూ ఉపాధి అవకాశాలను ఈ సంస్థ కల్పిస్తాంది.

భవిష్యత్ అనుగుణంగా విస్తరిస్తున్న డ్రోన్ టెక్నాలజీలో యువతను మలచడానికి ఉపయుక్తంగా ఏయూ లో ప్రత్యేకంగా డ్రోన్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. వీరికి ఉపయుక్తంగా ఏయూలో ఉన్న మూడు హెలిప్యాడ్‌లను అందుబాటులో ఉంచారు

కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల అవసరాలు అనుగుణంగా నూతనంగా ఆల్గారిథం భవనాన్ని నిర్మించారు. దీనిలో ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణకు ఉపయుక్తంగా ఒక అంతస్తును కేటాయించారు. విశాలమైన తరగతిగదులు, సమావేశ మందిరాలు దీనిలో నిర్మించారు.

గత నాలుగు సంవత్సరాల కాలంలో ఏయూలో విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగి నేడు 57 దేశాలకు చెందిన 1100 మందికిపైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

వర్సిటీ ఆస్తుల పరిరక్షణలో భాగంగా ఎంతో తెగువ చూపుతూ గతంలో విశ్వవిద్యాలయ ఉపకులపతులు చేయని సాహసం చేసి ఏయూకు చెందిన దాదాపు రూ 400 కోట్లు విలువైన స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి ఏయూ స్వాధీనం చేసుకోవడంలో ఆచార్య ప్రసాద రెడ్డి చూపిన చొరవను నగరం మెత్తం హర్షించి, స్వాగతించింది.

మహిళా ఇంజనీరింగ్ కళాశలలో విద్యార్థినులకు నూతన హాస్టల్ కల్పిస్తూ, ప్రయోగశాలలు, మోకిక వసతులతో నుసంవస్పం చేసారు. 98 సంవత్సరాల వర్సిటీ చరిత్రలో పొట్టికి కళాశల విద్యార్థినులకు తొలిసారి ప్రత్యేక హాస్టల్ భవనాన్ని కళాశలకు చేరువలో నిర్మింది అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ఆచార్య ప్రసాద రెడ్డికే సొంతం.

వర్సిటీ విద్యార్థులకు వసతి కల్పన అత్యంత ఆవసరమైన అంశం. దీనిని దృష్టిలో ఉంచుకుని నూతనంగా అరింత, హాస్టల్స్‌ని నూతనంగా నిర్మించడంతో పాటు, విద్య ప్రగతి విహర్, విద్య తరంగిణి విహర్ హాస్టల్స్‌ని నూతనంగా ఆధునికీకరించి అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటితో పాటు శతవారిన హాస్టల్‌ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసారు. ఇంజనీరింగ్ కళాశల విద్యార్థినుల హాస్టల్‌తో పాటు వర్సిటీలో ప్రతి హాస్టలిని ఆధునికీరించి, కొత్తవాటిలా తీర్చిదిద్ది విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిపారు. అదే విధంగా ప్రతీ విభాగంలో టాయిలెట్స్, రెస్టెరూమ్‌లను పూర్తిగా మార్పుచేసారు.

చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఓపెన్ ఎయిర్ థియేటర్‌కి పూర్వవైభవం తీసుకువచ్చారు

కేవలం నాలుగు సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రారంభించి, పూర్తిచేసిన ఘనత ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికే సొంతం. ఏయూ పనిచేసిన ఆచార్యులు, విభిన్న విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా సేవలందించిన ఉపకులపతులు సైతం ఇటీవల ఆచార్య ప్రసాద రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు.

-అమెరికాలోని ప్రఖ్యాత సంస్థ ఎన్‌డిఏ తైకెర్వర్‌ను ఏయూకు ఆహ్వానించి, ఫార్మా రంగ పరిశ్రమలతో నమనేశం ఏర్పాటు చేసిన ఘనత ఆచార్య ప్రసాదరెడ్డికే సొంతమైంది

కేంద్రీయ విశ్వవిద్యాలయాలతో పోటీ పడుతూ ఏయూలో వైర్ ప్రొఫెసర్‌లు సాధించి, పరిశ్రమలతో వర్సిటీకి అనుబంధాన్ని మరింత బలోపేతం చేసారు

ఏయూలో నెలకొల్పిన టిడిఆర్ హబ్ నూతన విద్యవిధానాన్ని ఆచరణలో చూపుతోంది

ఏయూలో ఏర్పాటైన ఐఐఆర్ వైర్ రాష్ట్రానికి నోడల్ ఏజెన్సిగా సేవలు అందిస్తాంది, ఐఐఆర్ఐ ఒక కోర్సుగా కూడా ఇప్పటికే ఏయూ అందిస్తాంది

గతనిన నాలుగు సంవత్సరాల కాలంలో ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి దార్శనికతతో ఏయూలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ రానున్న మూడు సంవత్సరాలలో మరింత ప్రగతిని సాధిస్తుందని ఆచార్యులు, విద్యార్థులు, ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

విశాఖ నగర ప్రజలపై వందల కోట్ల భారం

మోపుతున్న టోల్ మాఫియా

విశాఖ నగరంలోని రహదారికి జాతీయ రహదారి హోదాను తీసివేస్తూ గెజిట్ కూడా జారీ చేశారు. అయినా టోల్ వసూలు మాత్రం ఆగడం లేదు.ఇందుకు కారణం ఎన్ హెచ్ ఏ ఐ అధికారుల లంచగొండితనం, మహా విశాఖ నగర పాలక సంస్థ (జి ఏ ఎం సీ) చేతకానితనం, కొందరు అధికార పార్టీ పెద్దల అవినితి, పార్లమెంటు సభ్యులు నిర్లిప్తతే. ఇవన్నీ కలగలిసి అగనంపూడి టోల్ ప్లేరిట విశాఖ వాసులపై ప్రతి ఏటా వందల కోట్ల భారాన్ని వేస్తున్నాయి. ఈ టోల్ గడువు ఎప్పుడో ముగిసిపోయినా, రహదారి నిర్మాణం తరువాత నిర్వహణను జీవీఎంసీ యే మాసుకుంటున్నపు, ఈ రహదారి ని జాతీయ రహదారుల నుంచి మినహాయించినా అడిగే వారు లేక అమాయకమైన విశాఖ నగర ప్రజలు బలైపోతున్నారు. పాలక పక్షం మాఫియాతో చేతులు కలిపి డోపిడీలో భాగస్వామిగా మారి జనాన్ని దోచుకొంటుంది.మధ్యం యజమానులు రహదారి పక్కన వైన్ షాప్ లు పెట్టుకొనే లైసెన్స్ ల కోసం 2016 లో ఎన్ హెచ్ ఏ ఐ అధికారులను సంప్రదించినప్పుడు ఇది జాతీయ రహదారి కాదంటూ అధికారులు సర్టిపై చేశారు. ఆ సర్టిఫికేట్ ల ఆధారంగానే ఈ రహదారి వెంట బార్లు, వైన్ షాపులు వెలిశాయి.చిత్రకూట మద్యం వ్యాపారుల విషయంలో ఇది జాతీయ రహదారి కాదు కానీ వాహన దారుల విషయంలో మాత్రం ఇప్పటికీ జాతీయ రహదారే. మరో విచిత్రం ఏమంటే 2000 సంవత్సరంలో ఎన్ హెచ్ ఏ ఐ రహదారిని నిర్మించి టోల్ వసూలు చేసుకోవడం మినహా నిర్వహణను గాలికి వదిలేసింది. జి ఏ ఎం సీ అప్పటి నుంచి ఈ రహదారి మరమ్మత్తులు, నిర్వహణ, లైటింగ్, డివైడర్, గ్రీన్ బెల్ట్ వంటి వాటికి 150 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసింది. అంటే రహదారి నిర్మాణ వ్యయం కంటే మూడింతలు ఖర్చు చేసింది. సొమ్ము జి ఏ ఎం సీ ది అయితే టోల్ వసూలు సొకు మాత్రం ఎన్ హెచ్ ఏ ఐ మాఫియాది. 2017లో దీనిపై హైకోర్టులో కేసు పడగా 2019 తీర్పు ప్రజలకు అనుకూలంగా వచ్చింది. అసలు ఇది జాతీయ రహదారి కానప్పుడు టోల్ వసూలు చేయరాదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. గట్టిగా మాట్లాడితే పాత బకాయిలను కూడా జి ఏ ఎం సీ కి చెల్లించాలి వస్తుందని అప్పటి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్ బెంచ్ పై నుంచి హెచ్చరిక జారీ చేశారు.దీంతో టోల్ గేటును మూసి వేశారు.అయితే మూసివేత విషయంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,ఆ సమయంలోనే రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, వైస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొందరు మాఫియాకు లొంగిపోవడం, టోల్ బూత్ లను తొలగించకపోవడంతో టోల్ మాఫియా అవాళ్లలో సుప్రీం కోర్టును ఆశ్రయించి తాత్కాలిక రిలీఫ్ ఆర్డర్ పొందింది. వెంటనే సుప్రీంకోర్టులో కౌంటర్ ఫైల్ చేయాల్సిన జి ఏ ఎం సీ కొందరు ప్రభుత్వ పెద్దల వత్తడి కారణంగా మిన్నకుండి పోవడంతో నాలుగున్నర సంవత్సరాలుగా జాతీయ రహదారి కాని రహదారికి జాతీయ రహదారి టోల్ ను విశాఖ వాసులు చెల్లిస్తున్నారు.మరే నగరంలో ఈ దోపిడి లేదు.టోల్ గేట్ పక్కనే సర్వీస్ రోడ్ ఉండాలి.టోల్ ఇష్టం లేకపోతే సర్వీస్ రోడ్ లో ప్రయాణం చేసే అవకాశం పౌరులకు ఉంది.అనకాపల్లి ఆనందపురం టోల్ గేట్ పక్కనే సర్వీస్ ఉంటుంది.మరి ఆగనంపూడి లో సర్వీస్ రోడ్ ఖర్చులేదు.అలాగే ఈ టోల్ గేట్ చుట్టూ ఉన్న 4 మునిసిపల్ డివిజన్ ప్రజలకు ఉచిత ప్రయాణం స్టికర్ లు ఇవ్వాలి.గతంలో ఇవ్వుడు అవి తీసేసారు.ఈ టోల్ గేట్ విషయంలో 123 కోట్లు హై వే వారు జివిఎంసి కి ఇవ్వాలని హై కోర్టు ఆదేశాలు ఇచ్చింది. జివిఎంసి వాళ్లు ఆ డబ్బులు ఇప్పటికి అడగడం లేదు.ఈ అంశాన్ని విశాఖ ప్రాంత పార్లమెంటు సభ్యులు పట్టించుకోకపోవడం పార్లమెంటులో ప్రస్తావించకపోవడం కేంద్ర మంత్రుల వరకూ తీసుకు వెళ్లకపోవడంతో ఏటా విశాఖ వాసులు వంద కోట్లకు పైగా టోల్ చెల్లించాల్సి వస్తుంది. విశాఖ ఎం పీ ఎం ఎల్ ఏ సభ్యనాయంగా రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్ గాజువాక శాసనసభ్యురు తిప్పల నాగిరెడ్డి టోల్ నేరానికి బాధ్యులు. ప్రత్యామ్నాయ జాతీయ రహదారి నిర్మాణం పూర్తి అయిన అందులో రెండు టోల్ బూత్ లను ఏర్పాటు చేసి టోల్ వసూలు చేస్తునప్పుడు, విశాఖ నగరంలోనిది జాతీయ రహదారే కానప్పుడు ఇక్కడ వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధం. అన్యాయం. ఈ విషయాన్ని సుప్రీం కోర్టుకు, ఎన్ హెచ్ ఏ ఐ ఉన్నతాధికారులు, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకు వెళ్లడం ద్వారా నగర వాసులకు ఉపశమనం కలిగించవచ్చు. అంతే, అధికార పార్టీ పెద్దలకు టోల్ మాఫియా నుంచి వెలవారీ లక్షలలో అందుతున్న ముడుపుల కారణంగానే పని చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీనిపై జివిఎంసి పాలక వర్గంలో పాటు,ఈ ప్రాంత పార్లమెంటు సభ్యులు వెంటనే స్పందించి అగనంపూడి టోల్ బూత్ ను వెంటనే తొలగింపజేయాలని డిమాండు చేస్తున్నం. లేని పక్షంలో జనసేన తరపున కేంద్రాన్ని, న్యాయ స్థానాన్ని ఆశ్రయించి నగర వాసులకు ఉపశమనం కలుగ జేస్తామని స్పష్టం చేస్తున్నాం.ఈ పీడియా సమావేశంలో జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద్ రెడ్డి,ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి,త్రివేణి,పాతు వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 20-01-2024

నేటి ఆచార్య సద్బోధన

మనిషి అజ్ఞానం ఎలా ఉంటుందంటే- తనకు తెలిసిందే జ్ఞానం, తెలియనివన్నీ శూన్యం అనుకుంటాడు.

మన నేత్రాలు చూడలేనివి ఎన్నో ఉన్నాయి. మన మేధకు అందనివీ మరెన్నో ఉన్నాయి.

ఆ విషయం మనకు అర్థం కానంత వరకూ మనమే ఘనులమనే భ్రమలో బతుకుతుంటాం.

చక్రవర్తి తనను తాను భగవంతుడితో సమం అనుకుంటాడు.

మేధావి తానే మహాజ్ఞాని అనుకుంటాడు.

మహాధనికుడు తానే అపర కుబేరుడిననుకుంటాడు.

సౌందర్యవతి తానే అప్సరసను అనుకుంటుంది.

ఇలా ఎవరికి వారు తామే అధికులమని విర్రవీగుతుంటారు.

వారి అహంకారాన్ని కాలం అనాయాసంగా తుడిచిపెట్టేస్తుంది.

వారి పరిమితులు ఆయువు తీరేవరకేనని తేటతెల్లం చేస్తుంది.

దైవం ఉన్నాడా లేదా, స్వర్గ నరకాలు నిజమా అబద్ధమా, పాపపుణ్యాలను నమ్మాలా వద్దా... ఇలాంటి తర్క వితర్కాల మధ్య జీవితం చివరి మజిలీకి చేరువైపోతుంది.

అప్పుడు నోరు తెరుచుకుని కొండచిలువలా మనకోసం ఎదురు చూస్తున్న మృత్యువుకు ఆహారం కాక తప్పదు.

"సాగర ఘోష" కార్యక్రమంలో భాగంగా జాలరి ఎండాడ నుండి జీవీఎంసీ కార్యాలయం వరకు సాగర సురక్ష రేపటి ఛద్మధరం బయల్దేరి పాదయాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం ఉదయం 10:00 గంటలకు సాగర ఘోష కార్యక్రమంలో భాగంగా గాదిరాజు ప్యాలస్ ఎదురుగా ఉన్న జాలరి ఎండాడ దగ్గర సమ్రుంలో డ్రోనేజ గెడ్డ కలిసే చోటు నుండి సాగర సురక్ష కమిటీ అధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరి జీవీఎంసీ కార్యలయం వరకు వెళ్లి జీవీఎంసీ కమిషనరకు డ్రైనేజ గెడ్డలను నేరుగా సముద్రంలో కలవకూడదని వినతిపత్రం అందజేసే కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు GVL నరసింహారావు మరియు జేజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి విచ్చేయనున్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

మెటీరియల్స్ సరఫరా

(1) టెండరు నం. 30235951A, తేదీ: 11.01.2024
పని పేరుకు RDSO స్పెసిఫికేషన్ నెం. MP-0.3900.06 (రేవ్.00), పెట్టుబడి 2011 లేదా తాజా ప్రకారం, ఎంట్రీ లోకోపైలట్/పాలఘాట్‌లపు డ్రైవింగ్ నిమిత్తం ELS/VSKP/2020/07 ప్రకారం ఎంట్రీ లోకో పైలట్/పాలఘాట్‌లపు యొక్క 3 హెచ్ ఎంట్రీ లోకో మోటర్స్ (30 లోకోమోటర్స్) కందు పిరి స్టాంగ్ ఇన్సులేటింగ్ సిస్టమ్ సరఫరా, ఇన్స్టలేషన్ మరియు కమిషనింగ్ చేయుట.
పరిమాణం: 30 సెట్లు, తేదీలో చేయుబారు:
TPI ఏజెన్సీ
మూడవ మెటీరియల్ 180 రోజులలోగా సరఫరా చేయుబారు.
(2) టెండరు నం. 30235955A, తేదీ: 11.01.2024
పని పేరుకు ఫీడర్ లోకో పైలట్/పాలఘాట్‌లపు ALSTOM మెటీరియల్ కోడ్ నం. 3EYP4009980001 3 హెచ్ ఎంట్రీ లోకో మోటర్స్ (WAG9) కొరకు IGBT ఆధారిత 3 హెచ్ ట్రైక్షన్ ప్రపుల్షన్ ఎక్విప్‌మెంట్ (ఆయాలో BTI).
పరిమాణం: 01 సెట్, తేదీలో చేయుబారు:
TPI ఏజెన్సీ
మూడవ మెటీరియల్ 120 రోజులలోగా సరఫరా చేయుబారు.
బాండ్‌లో కాలం: సెక్షన్ తేదీ తర్వాత 30 నెలలు (రెండు సంవత్సరాలు).
టెండరు తెరుచు తేదీ మరియు సమయం: (రెండు దండ్రాలు) 12.02.2024@ 1500 గంటలకు.
టెండరు దాక్యుమెంట్లు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in
వీటిపుల్ రీసైకిల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-1000/0/23-24

(తెలుగుదేశం పార్టీ పార్టీ)
ప్రకాశం జిల్లా ఎస్.పి.ఎస్. నెల్లూరు జిల్లాలోని
సంస్థలు (ఎ.పి.)

ముద్రణ నం. 47
ముద్రణ తేదీ: 05.02.2024

విరుద్ధ

సుధా యాదవ్ సత్యం & ఎం.ఎ.....అనుబంధం
చిరునామా : - ప్రభుత్వ సర్వీస్ నెలా - తేదీ ప్రభుత్వ ఎంటెక్ ఆఫీసు, నివాసితి - 31 -2-4/2
కృష్ణాజిల్లాలోని, గన్నవరం, విజయవాడలోని (ఎం.ఎ.ఎ.) 530046

ఆదేశికం ని ఎంఎంఎం & విరుద్ధ పార్ట్ సభ ఎంఎంఎం పార్ట్ 166 మోటారు వాహనాల చట్టం 1988 లో ప్రస్తుత కింది కి, కింది ఎంఎంఎం క. 02. ఇచ్చిన ఇచ్చిన ని: ఎం. ఎంఎంఎం ఇచ్చిన ఇచ్చిన ఇచ్చిన

కేశాలకు బాదాం ఆయిల్ మెరిపించే నూనె

పొడవాటి, మెరిసే మరియు ఒత్తైన జుట్టును పొందడానికి పురాతన పద్ధతి నూనెను ఉపయోగించడం. మీ తలకు నూనెతో మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది జుట్టు పెరుగుదలను మరింత పెంచుతుంది. దాంతో జుట్టు మూలాలకు పోషణ అందుతుంది. అయితే మసాజ్ ఒక్కటే ముఖ్యం కాదు. నవైన నూనెను ఎంచుకోవడం కూడా చాలా ముఖ్యం. హెయిర్ ఆయిల్స్ లిస్ట్ చాలా పెద్దదే ఉన్నప్పటికీ, బాదం నూనె జుట్టు రాలడాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతమైనదిగా నిరూపించబడింది.

జుట్టు రాలడాన్ని నియంత్రించడంలో బాదం నూనె ఎందుకు ప్రభావవంతంగా ఉంటుంది?

తలలో దురదను పోగొడుతుంది

స్కాల్ప్ (తల) పై మృతకణాలు పేరుకుపోవడం వల్ల అనేక జుట్టు సమస్యలు వస్తాయని అందరికీ తెలిసిన విషయమే. దీని కారణంగా మీరు జుట్టు రాలడం, దురద మరియు చుండ్రు వంటి సమస్యలను ఎదుర్కొంటారు. పుట్‌వర్క్ ఈ సమస్యలను అధిగమించడంలో మీకు సహాయపడుతుంది. తలకు పోషణ మరియు హైడ్రేట్ చేయడానికి బాదం నూనెను ఉపయోగించి చూడండి.

జుట్టు తిరిగి పెరగడానికి సహాయపడుతుంది

బాదం నూనెలో బయోటిన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మీ జుట్టుకు బాదాం ఆయిల్‌తో మసాజ్ చేయడం వల్ల మీ స్కాల్ప్‌కి రక్త ప్రసరణ పెరుగుతుంది, మీ జుట్టు మూలాలకు పోషణ లభిస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది మరియు మీ జుట్టు మెరిసేలా చేస్తుంది. అలాగే, ఇది మీ జుట్టు పెరుగుదలను పెంచుతుంది.

మసాజ్ చేయడం వల్ల జుట్టు పరిమాణం పెరుగుతుంది

విటమిన్ ఇ, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు మరియు ఒమేగా 6 కొవ్వు ఆమ్లాలు బాదం నూనెలో లభించే కొన్ని ముఖ్యమైన పోషకాలు. అవి ఆరోగ్యకరమైన జుట్టుకు సహాయపడతాయని నిరూపించబడింది. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి మరియు జుట్టు పరిమాణాన్ని పెంచుతాయి. బాదం నూనె కూడా యాంటీ ఆక్సిడెంట్ల యొక్క శక్తివంతమైన మూలం. అందే జుట్టు అకాల నెరవడం ఆలస్యం చేస్తుంది.

జుట్టు సమస్యలను తగ్గిస్తుంది

మీకు జుట్టు రాలే సమస్య ఉందా? చిక్కుబడ్డ జుట్టును మెయింటెయిన్ చేయడం కష్టంగా ఉందా? అవును. అయితే, బాదం నూనె మీ జుట్టును మృదువుగా చేస్తుంది. ఇది జుట్టును సిల్కీగా మార్చడంతో పాటు కండిషనర్‌గా పని చేస్తుంది. కాబట్టి, మీ జుట్టును దువ్వేటప్పుడు మీకు ఎలాంటి సమస్య ఉండదు. అదనంగా, ఇది జుట్టు దెబ్బతినే అవకాశాన్ని కూడా తగ్గిస్తుంది.

జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది

బాదం నూనెలో ఉండజుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది డేఎలిక్ మరియు లినోలెక్ యాసిడ్లు మీ జుట్టును బలపరుస్తాయి మరియు మృదువుగా చేస్తాయి. అదనంగా, నూనెలోని విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు స్కిల్ చివరలను నిర్వహించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

బాదం నూనెతో తలకు మసాజ్

బాదం నూనెను ఉపయోగించే ముందు వేడి చేయండి. మీ తలకు నూనె రాసి సున్నితంగా మసాజ్ చేయండి. జుట్టు పొడవునా నూనె రాయండి. నూనె రాసిన 3-4 గంటల తర్వాత జుట్టును షాంపూతో శుభ్రం చేసుకోవాలి. జుట్టు రాలడాన్ని ఎదుర్కోవడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మీ స్కాల్ప్ మరియు హెయిర్ మసాజ్ చేయడం ఒక గొప్ప టెక్నిక్. ఫాస్ట్‌గా రిజల్ట్ పొందడం కోసం, వారానికి రెండుసార్లు తలకు మసాజ్ చేయండి. మీ జుట్టుకు నూనెను పూయడం వల్ల జుట్టు మరియు తలకు పోషణ మాత్రమే కాకుండా జుట్టు ఉత్తమంగా కనిపిస్తుంది. స్కాల్ప్ మసాజ్ మీ జుట్టుకు రక్షిత పొరను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది, ఎండ, కాలుష్యం మరియు చిన్న వయస్సులోనే తెల్లజుట్టు సమస్యల నుండి కాపాడుతుంది.

బాదం నూనె హెయిర్ మాస్క్

మెంతి గింజలు మరియు అరటిని మిక్సీలో రుబ్బుకోవాలి. దానికి ఒక టీస్పూన్ తేనె మరియు ఒక టీస్పూన్ బాదం నూనె వేసి మెత్తగా పేస్ట్ చేయాలి. ఇప్పుడు మీ హెయిర్ మాస్క్ సిద్ధంగా ఉంది. దీన్ని మీ తలపై మరియు జుట్టు పొడవున అప్లై చేయండి. దీన్ని 15-20 నిమిషాలు అలాగే ఉంచి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. మెంతి గింజలు చుండ్రు మరియు జుట్టు రాలడం వంటి ఇతర జుట్టు పరిస్థితులను నివారిస్తాయి. అదనంగా, ఈ హెయిర్ మాస్క్‌లోని అరటిపండు మీ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేయడానికి ఒక సీక్రెట్ పదార్థంగా పనిచేస్తుంది.

బాదం నూనె సీరం

బాదం నూనె సీరమ్ మీ జుట్టు బరువుగా కనిపించేలా చేస్తుంది. ఆలోవెరా మరియు లావెండర్ జుట్టు రాలడాన్ని ఆపడానికి బాదం నూనె యొక్క ప్రయోజనాలను మెరుగుపరుస్తాయి. మూడు చుక్కల లావెండర్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్ మరియు ఒక టీస్పూన్ బాదం నూనె కలపండి. ఈ పదార్థాలన్నీ బాగా మిక్స్ చేసి అప్లై చేయాలి. తడిగా ఉన్నప్పుడే మీ జుట్టు పొడవునా సీరమును అప్లై చేయండి. లేడీస్, మీరు మెరిసే జుట్టును పొందాలంటే, ఈ అద్భుతం బాదం నూనెను మిస్ చేయకండి.

సాధారణంగా మన శరీరంపై కొన్ని రకాల క్రిములు, బ్యాక్టీరియా పేరుకుని ఉంటాయి. అందుకే ఖచ్చితంగా మీరు స్నానం చేస్తే ముందు కొబ్బరి నూనె రాసి కాస్త మసాజ్ చేసి స్నానం చేస్తే చర్మంపై ఉన్న క్రిములు పోతాయి.

ఆరోగ్యంగా చర్మం: కొబ్బరి నూనెలో ఉన్న ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. సాఫ్ట్‌గా, షైనీగా, మొటిమలను తగ్గించడంలో కోనెనెట్ ఆయిల్ సహాయ పడుతుంది. కొబ్బరి నూనెతో మసాజ్ చేయడం వల్ల ముడతలు తగ్గుతాయి. కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

పచ్చకుమ్మల జుట్టు: కొబ్బరి నూనె రాసుకుని, కాస్త కుదుళ్లకు మసాజ్ ఇచ్చి తల స్నానం చేస్తే జట్టు పచ్చకుచ్చులా ఉంటుంది. మంచి షైనింగ్ వస్తుంది. జుట్టు కూడా నల్లబడుతుంది.

మాయశ్చరైజింగ్ లా పని చేస్తుంది: కొంతమంది స్కిన్ ఉరికే పొడిబారుపోతుంది. అలాంటి వారికి కొబ్బరి నూనె మంచి మెడిసిన్ లా పని చేస్తుంది. రోజూ స్నానం చేసే ముందు కొబ్బరి నూనెతో మసాజ్ చేస్తే చర్మానికి మాయశ్చరైజర్ లా పని చేస్తుంది. అలాగే రాత్రిళ్లు కొన్ని కొబ్బరి నూనెను శరీరానికి రాసుకుని పడుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.

మృదువుగా మారతాయి: స్నానానికి ముందు లేదా ముందు రోజు రాత్రి చర్మానికి, జుట్టుకి కోకోనెట్ ఆయిల్ రాసుకుని మసాజ్ చేసుకోవాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. దీని వల్ల చర్మం, జుట్టు మృదువుగా మారతాయి.

కొబ్బరి నూనెతో ఆమేజింగ్ బెనిఫిట్స్: క్రిములు, బ్యాక్టీరియా నశిస్తాయి: స్నానం చేసే ముందు చర్మానికి కొబ్బరి నూనెతో మసాజ్ చేసుకుంటే చర్మం మెరిసిపోతుంది.

పళ్ళతో బరువు తగ్గండి

మనకు సంపూర్ణ పోషకాలు అందించడంలో పండ్లు కీలక పాత్ర పోషిస్తాయి. కానీ మనం వాటిని పెద్దగా పట్టించుకోం. అందులోనూ సీజనలగా వచ్చే పండ్లను అస్సలు మిస్ చేయకుండా తినాలి. కానీ మనకు నీరసంగా ఉన్నప్పుడు, జ్వరం వచ్చినప్పుడు మాత్రమే అవి గుర్తొస్తాయి. పండ్లలో శరీరానికి మేలు చేసే ఎన్నో రకాల పోషకాలు, విటమిన్స్, ఫైబర్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు వంటివి పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది అతిగా పండ్లను తినేస్తారు. అలా తిన్నా కూడా అనారోగ్యం పాలవుతారని నిపుణులు చెబుతున్నారు. రోజూ నవైన మోతాదులో ప్రూట్స్‌ని తీసుకోవడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అందులోనూ ప్రస్తుతం అధిక బరువుతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి వారు పండ్లను తమ డైట్ లో చేర్చుకుని ఈజీగా బరువు తగ్గొచ్చు. మరి బరువు తగ్గేందుకు పండ్లను ఎలా తీసుకుంటే బెటరో ఇప్పుడు తెలుసుకుందాం.

పెరుగు, చీజ్ తో పండ్లు: మీరు బరువు తగ్గాలనుకుంటే ప్రోటీన్ తో కలిపి తీసుకోవాలి. కాబేజ్ చీజ్ పండ్లు, గ్రీక్ పెరుగు, నట్స్ వంటి రిచ్ ఫుడ్స్ తీసుకుంటే ఆకలి కంట్రోల్ లో ఉంటుంది. పెరుగు, నట్స్ పల్ల కొద్దిగా తిన్నా పొట్ట నిండిన భావన కలుగుతుంది. అలాగే కెలరీస్ కూడా ఎక్కువగా అందుతాయి. కాబట్టి వేరేవి తినాలన్న కోరిక ఉండదు.

ఖాళీ కడుపుతో పండ్లు తినకూడదు: పండ్లను ఎప్పుడూ ఖాళీ కడుపుతో తినకూడదు. ఖాళీ కడుపుతో పండ్లు తిండే రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి ప్రోటీన్, ధృఢ ధాన్యాలు, పండ్లు కలిపి తీసుకుంటే బెటర్.

ఎక్కువగా తినకూడదు: ప్రూట్స్ కదా ఏమి కాదని ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే పండ్లలోనే కెలరీస్, చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి మీరు బరువు తగ్గాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని తగిన మోతాదులో తినాలి.

కేవలం ప్రూట్స్ మీదనే ఆధారపడకూడదు: చాలా మంది చేసే తప్పు ఏంటంటే ప్రూట్స్ తింటున్నాం కదా అని బ్రేక్ ఫాస్ట్, లంచ్ పై ఆసక్తి చూపించరు. కాని ఇది చాలా తప్పు. ఇలా చేస్తే బరువు తగ్గడం సంగతి పక్కన పెడితే అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. కొన్ని రకాల పండ్లను మీ భోజనం, మరికొన్ని స్నాక్‌లలో, సలాడ్స్, నట్స్ ఇలా కలుపుతూ తీసుకుంటూ ఉండాలి.

బేబీ మసాజ్ ఆయిల్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండిలా!

పిల్లల దగ్గరికి వచ్చే నరికి మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటారు తల్లులు. వారంటూ సపరేట్ కేర్ తీసుకుంటారు. వారు లేచిన దగ్గర్నుంచి పడుకునే వరకు వారిని ఒక మహారాజు, మహారాణిలా చూస్తారు. పిల్లలతో పోల్చితే వారి స్కిన్, జుట్టు కూడా వేరేగా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలకు రాసే మసాజ్ ఆయిల్ గురించి తల్లులు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఎందుకంటే కొంతమంది పిల్లలకు కొన్ని రకాల ఆయిల్స్ అస్సలు పడవు. ఎలర్జిస్ వస్తాయి. కాబట్టి ఆయిల్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే పిల్లలకు చేసే మసాజ్ ఆయిల్ ను ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. మరి ఆయిల్ ను ఎలా తయారు చేయాలి? తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఎన్ని రకాల ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

బేబీ హోమ్ మసాజ్ ఆయిల్ తయారీకి కావాల్సిన పదార్థాలు:

ఆముదం, ఆలివ్ ఆయిల్, లావెండర్ ఆయిల్

తయారీ విధానం: ముందుగా ఓ గిన్నె లేదా దబ్బాలో ఓ రెండు టేబుల్ స్పూన్ ఆముదం తీసుకోవాలి. దానిలోకి స్వచ్ఛమైన ఒక టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్‌ను కలపాలి. అందులో ఓ రెండు చుక్కల లావెండర్ ఆయిల్ వేయాలి. వీటన్నింటి బాగా కలపండి. అంతే బేబీ మసాజ్ ఆయిల్ రెడీ. దీన్ని స్కిన్ కి, జుట్టుకు కూడా వాడుకోవచ్చు.

గుర్తు పెట్టుకోవల్సిన విషయాలు: ఈ బేబీ ఆయిల్ తయారు చేయడానికి కావాలంటే కొబ్బరి నూనెను కూడా వాడవచ్చు. అయితే అది స్వచ్ఛమైనవై ఉండాలి. కావాలంటే కొబ్బరి నూనెను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. ఆలివ్ ఆయిల్, కొబ్బరి నూనె స్వచ్ఛంగా లేకపోతే పిల్లలకు చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్త వహించాలి.

పిల్లలకు రాసే ఆయిల్‌ను వేడి చేసే పద్ధతి కూడా వేరేలా ఉంటుంది. డైరెక్ట్‌గా ఫ్యాయ్ మీద పెట్టి వేడి చేయకూడదు. డబుల్ బాయిలింగ్ పద్ధతిలో నూనె వేడి చేసి పిల్లలకు మసాజ్ చేయాలి.

వర్షాకాలంలో స్పైసీ, వేడి ఫుడ్ తింటున్నారా?

వర్షాకాలం వచ్చేసింది. దీంతో వేడి వేడిగా స్పైసీగా ఫుడ్, సూప్స్, స్నాక్స్ కానీ తినాలనిపిస్తుంది. మన ఇండియాలో ఎవరైనా అంతే. వర్షాకాలం, చలికాలం వచ్చిందంటే వేడి వేడి, స్పైసీ ఫుడ్‌కే మక్కువ చూపిస్తారు. ఎందుకంటే బాడీలో ఉష్ణోగ్రత పెంచడానికి. బయట కూల్ ఉంటే బాడీలో టెంపరేచర్ లెవల్స్ పడిపోతూ ఉంటాయి. కాబట్టి వేడి, స్పైసీ ఫుడ్‌కే ప్రిఫరెన్స్ చూపిస్తారు. ఇలా తింటే వ్యాధులు కూడా దరిచేరవని పెద్దల నమ్మకం. అయితే వర్షా కాలంలో స్పైసీ ఫుడ్ తినకూడదని నిపుణులు చెబుతున్నారు. మనం వాడే ఘాటైన మసాలాలతో పలు రకాల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. మరి పీటివల్ల ప్రయోజనాలు ఏంటో, నష్టాలేంటో చదవండి.

జీవక్రియ: వర్షాకాలంలో స్పైసీ ఫుడ్ తింటే అరుగుదల చాలా తక్కువగా అయ్యాయి. గుండె ఆరోగ్యంగా ఉండాలన్నా, పని చేయాలన్నా స్పైసీ ఫుడ్ కోరిక వెళ్లకుండా ఉంటేనే బెటర్ అని చెప్పవచ్చు. జంక్ ఫుడ్, స్పైసీ ఫుడ్ తింటే హై కొలెస్ట్రాల్, హైబీపీ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంపై ఎఫెక్ట్ చూపిస్తాయి.

ప్రేగు ఆరోగ్యం: ప్రేగులు ఆరోగ్యంగా ఉంటేనే మనం తినే ఆహారం బాగా జీర్ణం అవుతుంది. ప్రేగులు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. అయితే ఉప్పు, స్పైసీ ఫుడ్ తింటే గట్ లోని చెడు బ్యాక్టీరియా తగ్గింది, మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి.

నొప్పి నివారిణి: రెయినీ సీజన్‌లో స్పైసీ ఫుడ్ తింటే నొప్పి నివారణగా పని చేస్తుంది. అస్టెయో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్న వారిలో స్పైసీ ఫుడ్ నొప్పిని తగ్గించేందుకు సహాయ పడుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

రోజూ ఈ పాడి తింటే హార్ట్ ఎటాక్ రాదు!

ఇప్పుడు ఎక్కడ చూసినా, చిన్న పెద్ద అనే లేదా లేకుండా అందరూ గుండె పోటుకు గురవుతున్నారు. చిన్న వయసులోనే హార్ట్ ఎటాక్‌తో మరణిస్తుండటం అందర్ని కలిచి వేస్తోంది. మాట్లాడుతూ, నడుస్తూ, పని చేస్తూ ఉంటూనే ఒక్కసారిగా కుప్పకూలిపోవడం. మంచి, చెడు మాట్లాడే సమయం కూడా ఉండటం లేదు. ఎంత ఫిట్‌గా ఉంటున్నా కూడా ఈ సమస్యలు రోజు రోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. సెలబ్రిటీలు సైతం చిన్న ఏజ్‌లోనే గుండె పోటుతో మరణిస్తున్నారు. హార్ట్ ఎటాక్‌కి అనేక రకరకాల కారణాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

అతిగా తినడం, పొగ త్రాగడం, మద్యం సేవించడం, సరైన నిద్ర లేకపోవడం, రోజూ ఒకే చోట కూర్చొని ఉండం, అందోళనకు గురవ్వడం, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, వ్యాయామం చేయకపోవడం, జంక్ ఫుడ్ తినడం ఇలా ఒక్కటేంటి గుండె పోటుకు చాలా కారణాలు ఉంటున్నాయి. గతంలో 50 ఏళ్ల పైబడిన వారు మాత్రమే హార్ట్ ఎటాక్‌కు గురయ్యేవారు. కాని ఇప్పుడు 20 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సువారికి కూడా గుండె పోటులు వస్తున్నాయి. గుండె ఆరోగ్యంపై నరైన శ్రద్ధ చూపించక పోవడం వల్లనే ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

అయితే అర్జున చెట్టు బెరడును రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. దీంతో జీవితంలో గుండెకు సంబంధించిన సమస్యలు చాలా వరకు రావని వైద్య నిపుణులు అంటున్నారు. ఈ అర్జున చెట్టు బెరడు ఆయుర్వేద షాపుల్లో విరివిగా లభిస్తుంది. లేదా చెట్టు బెరడు అందుబాటులో ఉన్నా వాడుకోవచ్చు. ఈ అర్జున చెట్టు బెరడు లేదా పొడిని ఒక గ్లాస్ పాలలో వేసి బాగా మరిగించాలి. అనంతరం ఈ నీటిని తాగితే హార్ట్ ఎటాకలు రావే ప్రమాదం తగ్గుతుంది.

అలాగే రాత్రంతా ఈ పొడి లేదా బెరడును నీళ్లలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం అయినా తాగవచ్చు. ఈ విధంగా అర్జున చెట్టు బెరడును తీసుకోవడం వల్ల గుండె సమస్యలు రావని చెబుతున్నారు. ఇది కేవలం గుండె సమస్యలే కాదు ఇతర అనారోగ్య సమస్యలను కూడా దరి చేరకుండా చేస్తుంది. బీపీని కంట్రోల్‌లో ఉంచుతుంది. అస్తమా, దగ్గు కూడా తగ్గుతాయి. చర్మ సమస్యలు కూడా రావు.

మీరు అధికంగా నీరు తాగుతున్నారా?

వికారం, వాంతులు: ఎక్కువ నీరు తాగడం ఆరోగ్యానికి హానికరం. మీరు వికారం, వాంతులు అనుభవించవచ్చు. అంటే నీరు ఆరోగ్యానికి మంచిదే అయినా అతిగా తాగితే ఇబ్బందులు వస్తాయి. మీరు వాంతులు వంటి సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తే, మీరు చాలా నీరు తాగుతున్నారని భావించండి.

తలనొప్పి: నీరు ఎక్కువగా తాగితే శరీరంలో సోడియం తగ్గుతుంది. రక్తంలో సోడియం తక్కువగా ఉంటే తలనొప్పికి గురవుతారు. సోడియం తక్కువగా ఉన్నప్పుడు తలనొప్పి, అశాంతి వంటి సమస్యలు వస్తాయి. ఇవి ఎక్కువ నీరు తాగడం వల్ల ఈ సమస్యలు వస్తాయి.

వాపు: నీరు ఎక్కువగా తాగడం వల్ల వాపు వస్తుందని ఎప్పుడైనా విన్నారా? అవును ఎక్కువ నీరు తాగడం వల్ల మోకాళ్ళు, పాదాలు, శరీరంలోని వివిధ భాగాలలో వాపు వస్తుంది. నీరు ఎక్కువగా తాగడమే దీనికి కారణం.

అలసట: ఎక్కువ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రమాదాలు ఉంటాయి. ప్రతిరోజూ 3-4 లీటర్ల నీరు తాగాలని సిఫార్సు చేయబడింది. కానీ మీరు అంతకంటే ఎక్కువ తాగితే, మీరు అలసిపోయినట్లు అనిపించవచ్చు. ఆయాసం ఉంటే నీరసంగా అనిపిస్తుంది.

కండరాల నొప్పులు: ఎక్కువ నీరు తాగడం వల్ల సోడియం తగ్గుతుందని మనం ఎప్పుడూ చదువుతూ ఉంటాం. రక్తంలో సోడియం తక్కువగా ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తాయి. కండరాలలో తిమ్మిరి ఏర్పడుతుంది. దీనితో పాటు, బలహీనత కూడా అనుభూతి చెందుతుంది. ఇందులోని అంశాలు సూచనలు, సలహాల మేరకు అందించాము. ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో వేమన జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా వేమన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జ్ఞా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త పి.కిన్నయ్య మాట్లాడుతూ వేమన పద్యాలు సరళ సుందరంగా ఉండి ప్రజల భావాలను వెల్లడి చేశాయన్నారు. వేమన పద్యాలు అలతి అలతి పదాలతో ఆటవెలదులతో నాట్యం చేశాయని సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలపై వేమన కవిత ఖడ్గంతో అక్షరాయుధంతో చైతన్యం కల్పించారన్నారు. రాచరిక వ్యవస్థలో అనాటి మూఢ సమాజంపై సామాజిక తిరుగుబాటుగా ఎగురవేసిన చైతన్యకేతనం వేమన అని కొనియాడారు.

మానవ జీవన విధానాన్ని వేమన పద్యాలు ప్రతి కోణంలో స్పృజించాయని అందుకే వేమన ప్రజాకవి అయ్యాడని అయన లోక సత్యాలను అవిష్కరించి ధర్మసూక్ష్మాన్ని బోధపర్చిన కర్తవ్య బోధకుడవ్వారు. కాలానికందే ముందే తనభావాలను వెల్లడించిన ఆధ్యాత్మిక చింతన యోగి అని తెలియజేసారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలుగు విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య గజ్జా యోహాన్ బాబు మాట్లాడుతూ వేమన పద్యాలు చూడటానికి, చదవటానికి చిన్నగా ఉన్నప్పటికీ అందులోని భావర్థం చాలా విస్తృతమైనదని సామాన్యర్థం కంటే అయన విశేషమైన అర్థానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందుకే అయన పద్యాలు దేశ సరిహద్దులు దాటి విశ్వం వైపు ప్రయాణించి వివిధ భాషలోకి అనువాదమయ్యాయని అందుకే అయన విశ్వకవి అయ్యారన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ జానపద సాహిత్యాన్ని ఆదరించినట్లు వేమన సాహిత్యాన్ని ఆనాటి నుండి నేటి ప్రజలవరకు ఆదరిస్తున్నారని అయన సర్వకాలాలలో సార్వజనికమైన అంశాలను అయన రచనల్లో చొప్పించటం చేత తెలుగు సాహిత్యంలో అజరామరంగా అయన పద్యాలు నిలిచాయని, ఆయన కవిత్వం లో మనిషిలోని స్వార్థ చింతనను విదనాలనే దృక్పథంతో పాటు సమాజ ప్రతిబంధకమైన మూఢ విశ్వాసాపై నిరసన భావం, విగ్రహారాధన, కుటుంబ వ్యవస్థలోని స్వార్థచింతనను రూపుమాపాలనే దృక్కోణం కన్పిస్తుందన్నారు. వేమన సాహిత్యం పై విశేష పరిశోధనతో పాటు ఇతర భాష కవులతో వేమన సాహిత్యాన్ని తులనాత్మకత జరిగిన విధానాన్ని గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య బూసి వెంకటస్వామి, ఆచార్య సీతారత్నం, డాక్టర్ అన్నంభొట్ల ఈశ్వరమ్మ, కట్టెపోగు రత్న శేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎల్ గిరీష్ కుమార్, ఇళ్ల మురళీధర్, బి.అఖిల, చింతా ప్రభాకర్, బొడ్డు శ్రీరామమూర్తి, పరిశోధక విద్యార్థులు మరియు స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు అంబేద్కర్

విజయనగరం: భారతరత్న అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కొనియాడారు. సామాజిక సమతా మహోత్సవంలో భాగంగా, స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్దనున్న బాబాసాహెబ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారీ మానవ హారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఆవిష్కరిస్తున్న సందర్భంగా సామాజిక సమతా మహోత్సవాలను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతీ సచివాలయ పరిధిలో కూడా అంబేద్కర్‌కి నివాళులర్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పదిరోజుల నుంచే జిల్లా వ్యాప్తంగా సామాజిక సమతా మహోత్సవాలను నిర్వహించడం జరుగుతోందని, దీనిలో భాగంగా మానవ హారాలు, మారథాన్ పరుగు, రక్తదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వివరించారు. భారత రాజ్యాంగ పీఠికా పీఠికా పెంపబడుతున్న అంబేద్కర్ మహనీయుడి ఆశయాలు, ఆదర్శాలు అందరికీ శిరోధార్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాముల నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, మెప్మా పీడి సుధారరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి సుధారాణి, జెడ్పీ సిఇఓ రాజ్‌కుమార్, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రామాయణం 108 ప్రశ్నలు-జవాబులతో

రామాయణం చదవాలనే ఆసక్తి అందరిలోను తీవ్రమెరగాలనే సదుద్దేశ్యంతో ప్రాథమిక విజ్ఞానం కోసం తయారు చేయబడిన కొన్ని ప్రశ్నలు మాత్రమే ఇవి.

1. శ్రీ మద్రామాయణము రచించిన మహర్షి ఎవరు?
= వాల్మీకి.

2. వాల్మీకి మహర్షికి రామాయణ గాథను ఉపదేశించిన ముని ఎవరు?
= నారదుడు.

3. రామకథను విని తర్వాత వాల్మీకి మహర్షి, మధ్యాహ్న స్నానానికి ఏ నదికి వెళ్లాడు?
= తమసా నది.

4. శ్రీమద్రామాయణంలో మొత్తం ఎన్ని శ్లోకాలు వున్నాయి?
= 24,000.

5. శ్రీమద్రామాయణాన్ని గానము చేస్తూ మొదట ప్రచారం చేసిందెవరు?
= కుశలవులు.

6. అయోధ్యా నగరం ఏ నది ఒడ్డున ఉన్నది?
= సరయూ నది.

7. అయోధ్య ఏ దేశానికి రాజధాని?
= కోసల రాజ్యం.

8. దశరథ మహారాజుకు ఆంతరంగికుడైన మంత్రి ఎవరు?
= సుమంత్రుడు.

9. దశరథుని భార్యల పేర్లు ఏమిటి?
= కౌసల్య, సుమిత్ర, కైకేయి.

10. సంతానం కోసం దశరథుడు చేసిన యాగం పేరు?
= పుత్రకామేష్టి.

11. యజ్ఞకుండము నుండి వెలువడిన దివ్య పురుషుడు ఇచ్చిన పాయసాన్ని దశరథుడు తన భార్యలకు ఎట్లు పంచెను?
= కౌసల్యకు 50%, సుమిత్రకు 25%, కైకేయికి 12.5%, మిగిలిన 12.5% మళ్ళీ సుమిత్రకు.

12. బ్రహ్మదేవుని ఆపలింత నుండి పుట్టిన వారెవ్వరు?
= జాంబవంతుడు.

13. వాలి ఎవరి అంశతో జన్మించెను?
= దేవేంద్రుడు.

14. వాయుదేవుని వలన జన్మించిన వానరుడెవరు?
= హనుమంతుడు.

15. కౌసల్య కుమారుని పేరేమిటి?
= శ్రీరాముడు.

16. భరతుని తల్లి పేరేమిటి?
= కైకేయి.

17. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులలో కవలలు ఎవరు వారి తల్లి పేరేమిటి?
= లక్ష్మణ, శత్రుఘ్నులు- తల్లి సుమిత్ర.

18. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులకు నామకరణము చేసిన మహర్షి ఎవరు?
= వశిష్ఠుడు.

19. విశ్వామిత్రుడు వచ్చేనాటికి రాముని వయస్సు?
= 16 సంవత్సరములు.

20. విశ్వామిత్రుని యజ్ఞానికి విఘ్నాలను కల్పిస్తున్న రాక్షసులెవరు?
= మారీచ, సుబాహులు.

21. రామునికి అలసట, ఆకలి లేకుండా వుండుటకు విశ్వామిత్రుడు ఉపదేశించిన మంత్రం పేరేమిటి?
= బల-అతిబల.

22. విశ్వామిత్రుని ఆశ్రమం పేరు?
= సిద్ధాశ్రమం.

23. తాటక భర్త పేరేమిటి?
= సుందుడు.

24. తాటకను శపించిన మహర్షి ఎవరు?
= అగస్త్యుడు.

25. గంగను భూమికి తెచ్చుటకు తపస్సు చేసినదెవరు?
= భగీరథుడు.

26. గంగకు జాహ్నవి అనే పేరు ఎందుకు వచ్చెను?
= జహ్ను మహర్షి చేత త్రాగివేయబడుటచే.

27. అహల్య భర్త ఎవరు?
= గౌతమ మహర్షి

28. జనక మహారాజు ఆస్థాన పురోహితుడెవరు?
= శతానందుడు.

29. సీత ఎవరికి జన్మించెను?
= నాగటి చాలున జనకునికి దొరికెను.

30. శివుడు తన ధనుస్సును ఏ మహారాజు వద్ద వుంచెను?
= దేవరాతుడు.

31. శివధనుస్సును తయారు చేసినదెవరు?
= విశ్వకర్మ.

32. భరత శత్రుఘ్నుల భార్యల పేర్లు?
= మాండవి, శ్రుతకీర్తి.

33. లక్ష్మణుని భార్యయైన ఊర్మిళ తండ్రి ఎవరు?
= జనకుడు.

34. జనకుడి తమ్ముడి పేరు ఏమిటి?
= కుశధ్వజుడు.

35. పరశురాముడు శ్రీరామునికి యిచ్చి ఎక్కుపెట్టమన్న ధనుస్సు పేరేమిటి?
= వైష్ణవ ధనుస్సు.

36. భరతుని మేనమామ పేరు ఏమిటి?
= యుధాజిత్తు.

37. దశరథుణ్ణి వరాలు కోరమని కైకను ప్రేరేపించినదెవరు?
= మంథర.

38. కైక దశరథుణ్ణి వరాలు కోరినపుడు భరతుడెచట ఉండెను?
= గిరివ్రజపురం, మేనమామ యింట.

39. రాముని మిత్రుడు గుహుడు వుండే ప్రాంతమేది?
= శృంగిబేరపురం.

40. సీతారాములు తమ వనవాసం మొదటిరోజు రాత్రి ఏ వృక్షం క్రింద నిద్రించెను?
= గారచెట్టు.

41. శ్రీరాముని వనవాసమునకు చిత్రకూటము తగినదని సూచించిన ముని ఎవరు?
= భారద్వాజ ముని.

42. పర్ణశాలకు సమీపములోని నది పేరేమిటి?
= మాల్యవతీ.

43. దశరథుని శవమును భరతుడు వచ్చే వరకు ఏడు రోజులపాటు ఎక్కడ భద్రపరిచారు?
= తైలద్రోణములో.

44. శ్రీరామునితో నాస్తికవాదన చేసినదెవరు?
= జాబాలి.

45. భరతుడు రాముని పాదుకలనుంచిన పట్టణమేది?
= నందిగ్రామము.

46. అత్రిమహాముని భార్య ఎవరు?
= అనసూయ.

47. దండకారణ్యంలో రామలక్ష్మణులను ఎదుర్కొన్న మొదటి రాక్షసుడెవరు?
= విరాధుడు.

48. పంచవటిలో నివసింపుమని రామునికి నలహా ఇచ్చినదెవరు?
= అగస్త్యుడు.

49. పంచవటి ఏ నదీతీరమున ఉన్నది?
= గోదావరి.

50. లక్ష్మణుడు ఎవరి చెవులు ముక్కు కోసెను?
= శూర్పణఖ.

51. ఖరదూషణాది పదువాలును వేల మంది రాక్షసులు ఎక్కడినుండి పంచవటికి వచ్చెను?
= జనస్థానము.

52. సీతను అపహరించుటకు రావణుడు ఎవరి సహాయము కోరెను?
= మారీచుడు.

53. సీత రాముడిని కోరిన మాయా మృగం ఏది?
= బంగారులేడి.

54. సీతను తీసుకుపోతున్న రావణునితో యుద్ధము చేసిన పక్షి ఎవరు?
= జటాయువు.

55. సీతను అన్వేషించుచున్న రామలక్ష్మణులకు అరణ్యములోని మృగములు ఏ దిక్కుకు సంకేతము చూపెను?
= దక్షిణపు దిక్కు.

56. సీతాన్వేషణలో ఉన్న రామలక్ష్మణులు ఏ రాక్షసుని హస్తములో చిక్కుకొనెను?
= కబంధుని.

57. సీతాన్వేషణలో రామలక్ష్మణులు వేరుకున్న శబరి ఆశ్రమం ఏ నదీ తీరాన, ఏ వనంలో వున్నది?
= మతంగ వనం, పంపానదీ.

58. సుగ్రీవాదులు ఏ పర్వత ప్రాంతంలో నివసించుచుండెను?
= ఋష్యమూక పర్వతం.

59. రామలక్ష్మణులను గురించి తెలుసుకొనుటకై వారి వద్దకు సుగ్రీవుడు ఎవరిని పంపెను?
= హనుమంతుడు.

60. రామసుగ్రీవుల మైత్రి ఎవరి సాక్షిగా జరిగెను?
= అగ్ని సాక్షిగా.

61. రాముడు తన బాణములు దేనితో తయారు చేయబడినవని సుగ్రీవునికి చెప్పెను?
= కుమారస్వామి జనించిన వనములోని బంగారు కాండములు.

62. సుగ్రీవుని భార్య పేరు?
= రుమ.

63. వాలి భార్యపేరు?
= తార.

64. వాలి సుగ్రీవుల రాజ్యము పేరేమిటి?
= కిష్కింధ.

65. వాలిని కవ్వించి పారిపోయి బిలంలో దాక్కున్న రాక్షసుడు పేరేమిటి?
= మాయావి.

66. హిమవంతుని సలహాతో వాలితో యుద్ధానికి వచ్చిన రాక్షసుడు ఎవరు?
= దుందుభి.

67. వాలి విసిరిన దుందుభి కళేబరం ఎవరి ఆశ్రమంలో పడెను?
= మతంగముని.

68. వాలి కుమారుని పేరేమిటి?
= అంగదుడు.

69. రాముడు ఒకే బాణంతో ఎన్ని సాలవృక్షములను భేదించెను?
= ఏడు.

70. సుగ్రీవుని రాజ్యాభిషేకము తర్వాత రామలక్ష్మణులు ఎక్కడ నివసించెను?
= ప్రసవణగిరి.

71. సీతాన్వేషణ కోసం సుగ్రీవుడు తూర్పు దిక్కుకు పంపిన వానర సేనకు నాయకుడెవరు?
= వినతుడు.

72. సీతాన్వేషణ కోసం సుగ్రీవుడు దక్షిణ దిక్కుకు పంపిన వానర సేనకు నాయకుడెవరు?
= అంగదుడు.

73. సుగ్రీవునికి, సీతాన్వేషణ కోసం పశ్చిమ దిక్కుకు పంపబడిన సుషేణునికి బంధుత్వమేమిటి?
= మామగారు, తార తండ్రి.

74. సీతాన్వేషణ కోసం సుగ్రీవుడు ఉత్తర దిక్కుకు పంపిన వానర సేనకు నాయకుడెవరు?
= శతబలుడు.

75. సీతాన్వేషణ కోసం సుగ్రీవుడు వానరులకు ఎంత సమయం గడువిచ్చెను?
= మాసం (ఒక నెల).

76. హనుమంతుడు ఏ దిక్కుకు వెళ్లిన వానరసేనలో వుండెను?
= దక్షిణ దిక్కు.

77. సీతకు ఆనవాలు కొరకై రాముడు హనుమంతునికి ఏమిచ్చెను?
= తన (రాము) పేరు చెక్కబడిన ఉంగరము.

78. హనుమంతుడు మొదలైన వానరులు చిక్కుకున్న బిలం (లోయ)లో వున్న తాపసి పేరేమిటి?
= స్వయంప్రభ.

79. సముద్రమధ్యతల వున్న రావణునిని, సీతను చూడగల్గుతున్నాని వానరులకు చెప్పిన పక్షి పేరేమిటి?
= సంపాతి.

80. హనుమంతుని తల్లి యైన అంజన అనలు పేరు?
= పుంజికస్థల.

81. హనుమంతుడు సముద్రమును లంఘించుటకు ఎక్కిన పర్వతం పేరేమిటి?
= మహేంద్రపర్వతము.

82. హనుమంతుడు సముద్రం దాటుతున్నపుడు విశ్రమించమంటూ ఆతిథ్యమిచ్చిన పర్వతం ఎవరు?
= మైనాకుడు.

83. హనుమంతుని శక్తిని పరీక్షించుటకు దేవతలు సముద్రంలో నియమించిన నాగమాత పేరేమిటి?
= సురస.

84. హనుమంతుని నీడను ఆకర్షించి హనుమంతుని తనవైపు లాగిన సముద్ర జంతువు పేరేమిటి?
= సింహిక.

85. హనుమంతుడు లంఘించిన సముద్రం పొడవెంత?
= నూరు యోజనములు.

86. లంకలో హనుమంతుడు దిగిన పర్వతం పేరేమిటి?
= లంబ పర్వతం.

87. హనుమంతుడు సీతను కనుగొన్న వనం పేరేమిటి?
= అశోక వనం.

88. రావణుడు సీతకు ఎన్ని మాసములు గడువిచ్చెను?
= పన్నెండు

89. రామునకు విజయము, రాక్షసులకు వినాశము వచ్చునని కలగన్న రాక్షస స్త్రీ ఎవరు?
= త్రిజట.

90. హనుమంతుడు చెట్టుపై దాగివుండి సీతకు వినబడునట్లు ఎవరి కథ వినిపించెను?
= రామ కథ.

91. రామునికి నమ్మిక కలుగుటకై సీత హనుమంతునికి యిచ్చిన ఆభరణం పేరేమిటి?
= చూడామణి.

92. హనుమంతుడు లంకలో ఎంతమంది రావణుని కింకరులను వధించెను?
= ఎనభై వేలమంది.

93. హనుమంతుడు ఎవరి అస్త్రముచే బంధింపబడి రావణుని వద్దకు పోయెను?
= ఇంద్రజిత్తు సంధించిన బ్రహ్మాస్త్రం.

94. మూతను వధించుట తగదని రావణునికి బోధించినదెవరు?
= విభీషణుడు.

95. తిరిగి వచ్చిన హనుమంతునితో కలసి వానరులు ఆనందంతో ధ్వంసం చేసిన సుగ్రీవునికి యిష్టమైన వనం పేరేమిటి?
= మధువనం.

96. వానరులు వనం ధ్వంసం చేస్తున్న విషయం సుగ్రీవునికి చేరవేసిన దెవరు?
= మధువన రక్షకుడూ, సుగ్రీవుని మేనమామ అన దధిముఖుడు.

97. సీతాదేవి తెలుసుకుని వచ్చిన హనుమంతునికి రాముడిచ్చిన బహుమతి?
= అలింగన సౌభాగ్యం.

98. సముద్రం దాటుటకు నూరు యోజనములు సేతువు నిర్మించిన వానర ప్రముఖుడి పేరేమిటి?
= నలుడు

99. ఇంద్రజిత్తు ఏ ప్రదేశంలో హోమం చేయుచుండగా లక్ష్మణుడు వధించెను?
= నికుంభిల.

100. రామునికి ఆదిత్యహృదయం స్తోత్రమును ఉపదేశించిన ముని ఎవరు?
= అగస్త్యుడు.

101. రావణుని వధించుటకు రామునికి రథం పంపినదెవరు?
= ఇంద్రుడు.

102. రామ రావణ యుద్ధంలో రాముని రథసారథి ఎవరు?
= మాతలి.

103. రావణ వధానంతరం లంకనుండి సీతారామ లక్ష్మణ వానరులతో బయలుదేరిన పుష్పకవిమానం అయోధ్య చేరేలోపు ఎక్కడ, ఎవరికోసం ఆగుతుంది?
= కిష్కింధలో, వానరుల భార్యలు కూడా పుష్పకవిమానంలో ఎక్కుడ కోసం!

104. గుహునకు, భరతునికి తన రాకను తెలియచేయుటకు శ్రీరాముడు ఎవరిని ముందుగా పంపెను?
= హనుమంతుడు.

105. అయోధ్యలో సీతారాముల ఊరేగింపు సమయంలో సుగ్రీవుడు ఎక్కిన ఏనుగు పేరేమిటి?
= శత్రుంజయం.

106. శ్రీరాముడు అయోధ్యలో సుగ్రీవునికి అతిథి గృహంగా ఎవరి భవనము నిచ్చెను?
= స్వయంగా తన భవనమునే యిచ్చెను.

107. పట్టాభిషేక సమయంలో శ్రీరామునికి అలంకరించిన కిరీటం పూర్వం ఎవరిచే తయారు చేయబడినది?
= బ్రహ్మ

108. శ్రీరామ పట్టాభిషేకం తర్వాత సీతాదేవి హనుమంతునికిచ్చిన బహుమతి ఏమిటి?
= తన మెడలోని ముత్యాలహారం.

టీటీడీ బైర్రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసిన జక్కియ రాజు

పరవాడ, (విశాఖ సమాచారం): తిరుమలలో టి టి డి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని శుక్రవారం అనకాపల్లి జిల్లా పరవాడ మండల జక్కియ రాజు ఏఎస్ రాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

108 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన ఆసరా చారిటబుల్ ట్రస్ట్

అనకాపల్లి, (విశాఖ సమాచారం): సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఆసరా చారిటబుల్ ట్రస్ట్ 108 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసింది. వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ఏర్పాటు చేసిన ఏఎంఎల్ కళాశాల ప్రిన్సిపల్ విల్లూరి అప్పలస్వామి నాయుడు ఆసరా ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా సంక్రాంతి పర్వదినం సందర్భంగా పేదలకు పప్పు బెల్లం, వస్త్రాలు పంపిణీ చేస్తూ వస్తున్నారు. ఏడాది కూడా అదే విధంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొణతాల నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

22న రామ నారాయణంలో సామూహిక రామ నామ సంకీర్తన

విజయనగరం, (విశాఖ సమాచారం): ఈనెల 22వ తేదీన అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో సామూహిక రామ నామ సంకీర్తన ఏర్పాటు చేసినట్లు ఎస్ ఎస్ ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు .22వ తేదీ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు ,సాయంత్రం వాలుగ గంటల నుండి 6 గంటల వరకు సామూహిక రామ నామ సంకీర్తన ఏర్పాటు చేశామని అన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా దీపాత్సవం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అయోధ్యలో జరుగుతున్న బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించేందుకు ఎల్ ఈ డి తెరలు ఏర్పాటు చేశామని భక్తులందరూ రామనారాయణం ప్రాంగణానికి విచ్చేసి బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించవచ్చని పేర్కొన్నారు.

భారతీయులంతా గర్వించే వ్యక్తి అంబేద్కర్



విజయనగరం: ప్రతి భారతీయుడు గర్వించే వ్యక్తి అంబేద్కర్ మహనీయుడని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. దేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉందంటే, దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక సమతా సంకల్ప మహోత్సవంలో భాగంగా, స్థానిక అంబేద్కర్ జంక్షన్‌లోని బాబాసాహెబ్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భారీ మానవ హారాన్ని నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ, దేశంలో సుస్థిర పాలన, సామాజిక అభివృద్ధి అంబేద్కర్ విరచిత రాజ్యాంగం వల్లే సాధ్యమయ్యిందని అన్నారు. దేశానికి ఆయన ఆలోచనలు మార్గదర్శకమయ్యాయని చెప్పారు. దేశంలో తారతమ్యాలు లేకుండా, ప్రతీఒక్కరూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం అనుభవిస్తున్నారంటే, దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. అట్టడుగువర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, వారి అభ్యున్నతికి మార్గం చూపారన్నారు. దేశంలో ఎన్నో ప్రభుత్వాలు, పాలన విధానాలు మారినప్పటికీ, రాజ్యాంగం మాత్రం చెక్కుచెదరకుండా ఉందని, దానికి కారణం అంబేద్కర్ దార్శనికత అని కొనియాడారు. గొప్ప భావ్యతను నిర్వర్తించిన అంబేద్కర్ మహనీయునికి ప్రతీఒక్కరూ రుణపడి ఉంటారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, ఆయన ఆలోచనలు ప్రతీ ఒక్కరికీ వివరించాలన్న గొప్ప సంకల్పంతో, ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తున్నారని చెప్పారు. ఆయన స్ఫూర్తిని ప్రతీఒక్కరూ కొనసాగించాలని కోలగట్ల పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, జెడ్పీ సిఇఓ కె.రాజ్‌కుమార్, సాంఘిక సంక్షేమాధికారి రామానందం, మెప్మా పిడి సుధాకరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి సుధారాణి, రొంగలి పోతన్న, ఆశపువేణు, బంగారునాయుడు తదితర నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ల్యాండ్ ఫిల్ విస్తరణ పనులు నిలిపివేయాలి : సిఐటియు

పరవాడ, (విశాఖ సమాచారం): చేపట్టడం వలన కాలుష్యం మరింత పెరిగి ప్రజలు పొమ్మనకుండా పోయే విధంగా రాంకీ యాజమాన్యం ఈ ల్యాండ్ ఫిల్ పనులు చేపడుతుందని అన్నారు. ఇప్పటికే ఉన్న ల్యాండ్ ఫిల్ట్ వల్ల భూగర్భ జలాల నాశనమై తాడి గ్రామం కాలుష్యం కోరల్లో చిక్కుకొని అల్లాడుతున్నారని దీనికితోడు మరో కాలుష్య కుంపటి పెట్టడం దుర్మార్గం అన్నారు. ఈనెల 30న పరవాడ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా అభిప్రాయ సేకరణ పెట్టడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాన్ని తరలించాలని గ్రామాన్ని తరలించకుండా ల్యాండ్ ఫిల్ విస్తరణ పనులు చేపట్టడం మరో కాలుష్య కుంపటిని ప్రజలపై పెట్టడమేనని అన్నారు. సైల కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారంగా గ్రామాన్ని తరలించాలని ప్రజల నెత్తిపై కాలుష్యం పెట్టొద్దని పరవాడలో ప్రజాభిప్రాయ సేకరణ పెట్టడం కాదు తాడి గ్రామంలో నిర్వహించండి దమ్ముంటే అని హెచ్చరించారు. తాడి గ్రామ నాయకుడు కే. మాధవరావు మాట్లాడుతూ గ్రామాన్ని తరలించకుండా ల్యాండ్ ఫిల్ పెడితే తాడి ప్రజలంతా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిరాజు ,రమణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): సురక్ష మొదటి విడత విజయవంతం అవడంతో రెండు విడత కార్యక్రమం ద్వారా ప్రజలకి ఆరోగ్య సేవలు స్పెషలిస్ట్ ల చేత వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉంది ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు చేసి ఎటువంటి ఇబ్బందులు ఉన్న బయట అసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్య చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్య సురక్షలో ఏర్పాటు చేసిన రక్త హీనత ఉన్న పిల్లలు, గర్భిణీల పట్టికను పరిశీలించారు.ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో,వర్చువల్ మాధ్యమ నిర్వహణ ఎసిటిపి ముఖి సంకేత, మర్యాద భాష్యరాథ్ మంత్రి పత్రనాయక, సచివాలయం కన్వీనర్ కోన కిశోర్ కుమార్, ఎంపీడీవో కే నరసింహారావు, ఈవోపీఆర్డి ధర్మారావు, ఏసిడిపిఓ టి శకుంత,సెక్రటరీస్ డాక్టర్లు, గ్రామ కార్యదర్శిలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, వైయస్సార్ సీపీ నాయకులు, సంబంధిత అధికారులు, వాలంటీర్స్ ,హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళి అర్పించిన అంగన్వాడి వర్కర్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): ఏపీ అంగన్వాడీ వర్కర్లు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వాదిక సమ్మె శుక్రవారం39వ రోజుకు చేరుకుంది. స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్లు పండగలను సైతం పక్కనపెట్టి ధర్నా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ జంక్షన్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తమ ఉద్యమానికి సహకరిస్తున్న అన్ని వర్గాలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. శనివారం నెహ్రూ జంక్షన్లో రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఆందోళన గమనించి ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచు గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. పిల్లలు గర్భిణీ బాలింతలకు మెరుగైన సేవలు కోసం, తమ సమస్యలు పరిష్కరించాలని తాము చేస్తున్న సమ్మెకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.

ఉచితాలకు నిర్వచనం ఇచ్చిన సీపీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ

ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు గుప్పిస్తున్న హామీలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఉచితాలు సరికాదని, ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని మేధావి వర్గాలు అందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉచితాలు అందించి జనాలను సోమరిపోతులుగా మార్చుతున్నారనే ఒక తీవ్రమైన విమర్శ కూడా ఉంది. ఈ నేపథ్యంలో 'జై భారత్ నేషనల్ పార్టీ' అధ్యక్షుడు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ ఉచితాలకు తనదైన నిర్వచనం ఇచ్చారు. శారీరక సామర్థ్యం, పనిచేయగల వయసు ఉన్న వ్యక్తికి ఏ పని చేయకుండానే నగదు రూపంలో ప్రయోజనం అందించడాన్ని ఉచితాలు అంటారని అన్నారు. ఉచితాలను నిర్వచించమంటూ చాలా మంది తనను అడిగారని, ఫ్రీ అంటే ఇదేనని అయన అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు.

ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్‌తో ప్రేమ నెలను వేడుక జరుపుకోండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ప్రేమ స్ఫూర్తిని వేడుక చేసుకోవడానికి అరుదైన, స్వచ్ఛమైన మరియు అమూల్యమైన లోహం - ప్లాటినం కంటే మెరుగైన మార్గం ఏముంటుంది ? ఈ వాలెంటైన్స్ డే నాడు నిబద్ధతకు శాశ్వతమైన చిహ్నం అయిన లోహంతో అసలైన ప్రేమ స్ఫూర్తిలో లీనమైపండి.

ప్లాటినం ఆభరణాల వంటి కొన్ని అంశాలు ప్రేమ మరియు అలోచనాత్మకతను సూచిస్తాయి. మీరు ప్రేమికుల రోజున మీ అద్భుతమైన బంధం యొక్క ప్రయాణంలో ఒక ప్రత్యేక మైలురాయిని జరుపుకోవాలని నిర్ణయించుకున్నా లేదా మీ ప్రియమైన వ్యక్తి పట్ల మీ ప్రేమను మరింత అందంగా వ్యక్తపరచాలని నిర్ణయించుకున్నా, ప్లాటినం హిట్ అండ్ హర్ ఉంగరాలు , ప్రత్యేక వాలెంటైన్స్ పెండెంట్‌లు మరియు మహిళల కోసం వైస్ తో సహా అందించే విస్తృత శ్రేణి ఆభరణాలు ఉన్నాయి.

ప్లాటినం ఆభరణాలు ఎందుకు ప్రత్యేకమైనవి అనే దాని గురించి మాట్లాడుతూ, ఈ సందర్భంగా పిజి బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ, "జంటల కోసం లవ్ బ్యాండ్‌లు కావచ్చు లేదా మహిళల కోసం సంక్లిష్టంగా డిజైన్ చేయబడిన సెంటెంట్‌లు కావచ్చు, పిజి అధీకృత రిటైలర్‌ల వద్ద వాలెంటైన్స్ డే యొక్క ఈ ప్రత్యేక సందర్భం పురస్కరించుకుని వినియోగదారులు ఎంచుకోవడానికి అనువుగా డిజైన్ శ్రేణిని క్యూరేట్ చేయడానికి మేము మా డిజైన్ భాగస్వాములతో కలిసి పనిచేశాము. ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ కలెక్షన్ యొక్క డిజైన్ కథనం ప్లాటినమ్ కు ప్రత్యేకమైన - సొగసైన, సమకాలీనమైన మరియు బహుముఖమైన లక్షణాలను కలిగి ఉంటుంది. జంటల కోసం ప్లాటినం లవ్ బ్యాండ్‌లు జామెట్రిక్ నమూనాలు, స్టేట్‌మెంట్ & సెంట్రల్ మోటిఫ్‌లు మరియు సాలిటైర్‌లతో సహా వివిధ రకాల అసక్తికరమైన డిజైన్ ఎంపికలలో వస్తాయి. "పెండెంట్లు శ్రేణిలో డైమండ్ పొదిగిన మరియు రోజ్ గోల్డ్ తో రెండు-టోన్ల అల్లికలతో అలంకరించబడిన ప్రత్యేకమైన హార్ట్ మోటిఫ్‌ల ఇంటరోప్ ఉంటుంది" అని అన్నారు

ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా, దేశవ్యాప్తంగా పిజి అధీకృత రిటైలర్‌ల వద్ద లభించే వివిధ రకాల ప్లాటినం ఆభరణాల నుండి మీరు ఎంచుకున్నందున, హృదయానికి సంబంధించిన ఆభరణాలతో ప్రేమ నెలను స్వీకరించండి.

మరింత సమాచారం కోసం www.plat-inumdaysoflove.comని సందర్శించండి.

నేడు వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం



అనకాపల్లి, (విశాఖ సమాచారం): ఉత్తరాంధ్రలో పేరుగాంచి 165 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, ఉపాధ్యక్షులు శ్రీరంగెట్టి నర్సింగ్ రావు, సహాయ కార్యదర్శి చనస శ్రీకాంత్, కోశాధికారి వేల్పుల గణేష్ లు తెలిపారు. ఉత్సవంలో భాగంగా పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి చిన నాలుగు రోడ్ల జంక్షన్ వరకు మెయిన్ రోడ్లలో భారీ విద్యుత్ షెట్టింగులు ఏర్పాటు చేశారు. అలయానికి పూర్వ అర్చర్యలో వినూత్న రీతిలో గుడి అలంకరణ చేపట్టారు. అలాగే రాత్రులలో పేరుందిన వివిధ నేల వేషాలను ఏర్పాటు చేసామని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఉదయం నాలుగు గంటల నుంచే అలయ ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తుల సందర్శన అనంతరం అమ్మవారిని వేల్పుల వీధి, పట్టణ పుర వీధులలో సాంస్కృతిక కార్యక్రమాలతో శనివారం నుంచి సోమవారం వరకు ఊరేగించనున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఆలయం దగ్గర, దిశ పోలీస్ స్టేషన్ ఎదురుగా, పాత కాదర ప్రిడ్డి వద్ద ప్రసాద వితరణ చేపడతామన్నారు. ఆలాగే విజయనగరం వారి పులి వేషం, తాడేపల్లిగూడెం వారి అమ్మవారి తలకాయల ప్రదర్శన, విశాఖ వారి వయ్యారి భామలు వగలమారి భక్తులు, విజయనగరం వారిచే గారడి, కాకినాడ వారిచే గోపాల గోపాల డాన్స్ కార్యక్రమం, కృష్ణాజిల్లా వారిచే డప్పుల డాన్స్, సబ్బవరం వారిచే పూసల డాన్స్, కొత్తురు వారిచే తప్పెరు గుళ్ళు, ఇవే కాక కోలాటం కార్యక్రమం, తీన్మార్ డాన్స్, వేల్పుల వీధి నృత్య ప్రదర్శన. పాత కాదర ప్రిడ్డి నుండి చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ రామచంద్ర థియేటర్ నుండి పూడిమడక రోడ్డు రామాలయం వరకు భారీ స్థేజ్ ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రాత్రి రెండు గంటలకు ప్రత్యేకంగా బణనంచా కార్యక్రమం సుమారు గంటపాటు ఏకధాటిగా ఉంటుందన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

గౌరీ పరమేశ్వరుల పుట్టిన్ల అలయ చరిత్ర..

సుమారు 170 సంవత్సరాల క్రితం స్థానిక వేల్పుల వీధిలో వేల్పుల అప్పల కుమార్తెలు అయిన ఇరువురు బాలికలు అజమ్మ గౌరమ్మ .బాల్యగెమ్మ ఇరువురు చిన్న బొమ్మ పెట్టి తన తోటి పిల్లలతో ఆటలాడుతూ పూజలు చేస్తూ ఉండేవారు. తదుపరి అదే ఖాళీ స్థలంలో వేల్పుల కుటుంబీకులు కార్తిక మాసంలో మట్టి బొమ్మ పెట్టి 11 రోజులు పిల్లలతో పూజలు చేయించే వారు ఇలా ఆనవాయితీగా జరుగుతోంది. వీధిలో ప్రజలందరూ కలిసివారు అలా కొండలమాంబను వేల్పుల వీధి పెద్దలు అందరూ కలిసి ప్రతి సంవత్సరం పండిరి వేయడం నెలరోజులు పూజించడం భాజా భజంత్రీలతో అనువు ఉత్సవం పండుగలా సాగేది .ప్రముఖ వైద్యుడు సామాజికవేత్త వేల్పుల వీధి వాస్తవ్యుడు పాటి చేసి గెలిచిన కౌన్సిలర్ డాక్టర్ కొమ్మ నర్సింగరావు నాయుడు తన భార్య కొమ్మ పార్వతమ్మ పేరున 1923వ సంవత్సరంలో పక్క గుడిని నిర్మించి వేల్పుల వీధి ప్రజలకు అప్పగించారునాటి నుంచి పెద్దల కృషితో ఈ ఉత్సవం అఖండ ఖ్యాతి చెందింది .తదుపరి శిథిలావస్థకు చేరుకున్న గుడిని స్థానికులు వీధి ప్రజలు ఆర్థిక సహాయంతో సమిష్టిగా ఒక సుందర ఆలయం నూతనంగా 1922 సంవత్సరంలో నిర్మాణమైంది.

ప్రతిఇంటికీ ఇంటర్నెట్ సౌఖర్యం అందించడమే లక్ష్యం. ఏపి ఫైబర్‌నెట్ జిల్లా మేనేజర్ పిళ్ళా సతీష్

విజయనగరం: నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికి ఇంటర్నెట్ అవసరమైన ఈ రోజుల్లో ఇంటింటికి ఇంటర్నెట్ అనుబ్రహ్మత్తర ప్రభుత్వ కార్యక్రమం లో కేబుల్ ఆపరేటర్ లు అందరు భాగస్వాములు కావాలని ఏపి ఫైబర్‌నెట్ జిల్లా మేనేజర్ పిళ్ళా సతీష్ కోరుకుంటూ 190/- లకే వినియోగదారులకు ఇంటర్నెట్ ప్యాకేజీ అందిస్తుంది అని అంతే కాకుండా ప్రతి గ్రామ పంచాయితీ ఆఫీస్ నందు OLTలు ఏర్పాటు చెయ్యడం జరిగింది అనిప్రతి ఆపరేటర్ APSFL ఇంటర్నెట్ ప్యాకేజీలని వినియోగదారులకు తెలియచేసి కనెక్షన్ లు అందించి సంస్థ అభివృద్ధి కి సహకరిస్తు తమ వ్యాపార అభివృద్ధి పెంచాలందించుకోగలరు అని తెలియచేసారు అంతే కాకుండా ఆరు నెలల ప్యాకేజ్ ఒకేసారి ఆక్టివేట్ చేసుకుంటే ఒక నెల మరియు 12 నెలలు ఒకేసారి ఆక్టివేట్ చేసుకుంటే రెండు నెలలు ఉచిత సబ్స్క్రిప్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలియచేసారు. ఇందులో భాగంగా ఈ రోజు విజయనగరం ఆఫీస్ నందు మీటింగ్ ఏర్పాటు చేసి సంస్థ కు సంబందించిన అన్ని విషయాలు కేబుల్ ఆపరేటర్ లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో APSFL మేనేజర్ లు పిళ్ళాసతీష్ , నరేష్ రెడ్డిగారు మోహారావు, శ్రీనివాస్, మరియు పరమేశ్వరావులు పాల్గొనడం జరిగింది.

వాహనదారులకు హెల్మెట్ ధరించడం వలన ఉపయోగాలు పై విశిల్‌స్టూడ్ ఇన్ఫో డీపీఓ కె.వి.ప్రేరణారావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆర్టీవో కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు వాహనములు నడపడంలో ప్రత్యేక మెలుకువలు మరియు రోడ్డుపై తీసుకోవలసిన జాగ్రత్తలు విషయంగా శ్రీ ఎం మురళీకృష్ణ టి. టి రాజన్న ఎం ఏ ఐ. ఎం ఏ యం కాశి విశ్వ కే శరీత ఆర్టీవో కె వి ప్రకాష్ రావు వివరించారు అవివిధంగా వారు రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు ఎటువంటి ప్రమాదాలు జరకుండా నెమ్మదిగా వాహనాలు నడపాలని వారికి సూచించారు ఈ అవగాహన కార్యక్రమం అనకాపల్లి ఆర్టీవో కార్యాలయంలో జరిగింది.

ఉద్యోగుల గ్రీవెన్స్ కు 5 దరఖాస్తులు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కు 5 దరఖాస్తులు వచ్చాయి. నెలలో ప్రతి 3వ శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్ కలెక్టరేట్ పరిపాలనాధికారి ఏ. శ్రీనివాసరావు దరఖాస్తులు స్వీకరించారు.

ఆళ్లను కలిసిన మలసాల

అనకాపల్లి, (విశాఖ సమాచారం): స్థానిక భోగ లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు భరత్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గంగుపా నాగేశ్వరరావు, భరత్ కుమార్ సోదరుడు కుమార్ రాజాను నాగేశ్వరరావు సత్కరించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని భరత్ నాగేశ్వరరావును కోరారు.

గోద్రెజ్ ఫ్యాబ్‌ను విడుదల చేసిన గోద్రెజ్ కన్స్యూమర్ ప్రాడక్ట్స్ కేవలం రూ. 99 ధరకే సరసమైన లిక్విడ్ డిటర్జెంట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ప్రముఖ వర్తమాన మార్కెట్ల సంస్థ గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జీసీపీఎల్) గోద్రెజ్ ఫ్యాబ్ ను విడుదల చేయటంతో భారతీయ లాండ్రీ కేర్ విభాగానికి సరికొత్త ఆకృతిని అందిస్తోంది. లాండ్రీ అనుభవాన్ని పునర్నిర్వచించటానికి ఈ ఉత్పత్తి ఇక్కడ అధిక-పనితీరు గల ద్రవ డిటర్జెంట్. దక్షిణ భారతదేశంలో ప్రత్యేకంగా దీనిని అభివృద్ధిచారు, గోద్రెజ్ ఫ్యాబ్ ఒక లీటర్ బాటిల్‌కు రూ 99 ఆకర్షణీయమైన ధర వద్ద అందుబాటులో ఉంది, తద్వారా మార్కెట్‌లోని ఇతర లిక్విడ్ డిటర్జెంట్‌లతో పోలిస్తే దాదాపు నగం ధరకే మంచి నాణ్యమైన ఉత్పత్తిని అందిస్తోంది. అదనంగా, అనుకూలమైన 100ml సాచెట్ కేవలం రూ. 10 వద్ద అందుబాటులో ఉంది, ఇది పాట్ లిక్విడ్ డిటర్జెంట్‌లల కంటే రెట్టింపు పరిమాణాన్ని అందిస్తుంది. బకెట్ వాష్ లేదా మెషిన్ వాషింగ్‌ని ఎంచుకునే వినియోగదారుల కోసం, గోద్రెజ్ ఫ్యాబ్ లాండ్రీ చేసే పనిని సులభతరం చేస్తుంది, దీనిని సంతోషకరమైన అనుభవంగా మారుస్తుంది.

ఈ ఆవిష్కరణ గురించి గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (జీసీపీఎల్) చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ - ఇండియా, అశ్విన్ మూర్తి మాట్లాడుతూ ఈజీ లిక్విడ్ డిటర్జెంట్ విభాగంలో గోద్రెజ్ అగ్రగామిగా ఉంది - దాని ఏంటర్ స్పెషలిస్ట్ క్రెడెన్షియల్స్‌లో ఉత్తర మరియు తూర్పు మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తోంది. గృహ పురుగుమందుల నుండివీ సబ్బులు నుండి జుట్టు రంగు వరకూ గోద్రెజ్ వినియోగదారు ఉత్పత్తులు ఎల్లపుడూ అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటాయి. గోద్రెజ్ ఫ్యాబ్‌తో కూడా, మేము లిక్విడ్ డిటర్జెంట్ కేటగిరీలో మా నైపుణ్యాన్ని చూపుతున్నాము మరియు దానిని అందరికీ అందుబాటులో ఉంచుతున్నాము, తద్వారా నాణ్యమైన లాండ్రీ సంరక్షణను అవకాశాలను అందరికీ చేరువ చేస్తున్నాము..." అని అన్నారు

లిక్విడ్ డిటర్జెంట్ విభాగం వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగాలలో ఒకటి. దక్షిణాది అంతటా వాషింగ్ మెషిన్ల గృహ ప్రవేశం పెరగడం వల్ల ఈ పెరుగుదల జరిగింది. పొడర్ డిటర్జెంట్‌లతో పోలిస్తే సులభంగా కరిగే విధానం , నాణ్యమైన వాష్ అనుభవం మరియు మరింత సువాసన వంటి లక్షణాల పట్ల వినియోగదారుల అవగాహన కూడా పెరగడం తో లిక్విడ్ డిటర్జెంట్‌ల స్వీకరణ కూడా పెరుగుతోంది.

సౌత్ జోన్ సీనియర్ మహిళా వన్డే టీమ్‌కి ముగ్గురి ఎంపిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): సౌత్ జోన్ సీనియర్ మహిళా వన్డే క్రికెట్ టీమ్‌కి స్నేహ దీప్తి, ఎం. దుర్గ, ఎండీ షబ్నం (కశకాని న్యూల్, మర్రిపాలెం) ఎంపికైనట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడించారు.

అదేవిధంగా స్నేహ దీప్తి సౌత్ జోన్ జట్టుకు వైస్ కెప్టన్ గా ఎంపికైనట్లు తెలిపారు. వారికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా నిలబడదాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్ర రాష్ట్రంలో 300 కేంద్రాలలో 1 లక్ష 4 వేల మంది అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని డిసెంబర్ 12వ తారీకు నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారని వారి పోరాటానికి సంఘీభావంగా నిలబడదామని స్టీల్ సిటియు గౌరవాధ్యక్షులు బె అయిధ్యరామ్ అన్నారు. నేడు స్టీల్ ప్లాంట్ లోని స్టార్ జంక్షన్ వద్ద సమావేశం నిర్వహించారు. నేడు స్టీల్ సిటియు ఆధ్వర్యంలో వారి పోరాటానికి మద్దతుగా సంఘీభావ నిధిని వసూలు చేస్తున్నారు.

ఈ సమావేశంలో బె అయిధ్యరామ్ మాట్లాడుతూ సమ్మెకు ముందే అనేక రూపాలలో ప్రభుత్వానికి తమ సమస్యను విన్నవించుకున్నారని అయన అన్నారు. ప్రభుత్వం పీరి సమస్యపై మొండి వైఖరి అవలంభిస్తోందని అయన తీవ్రంగా విమర్శించారు. కాని నేటి మంత్రులు మీ కొక్కి న్యాయమైనదే పీటిని పరిష్కరిస్తే ఇతర రంగాల్లోని ఉద్యోగులు సమ్మె చేస్తారని వాదించడం హాస్యాస్పదమని అయన అన్నారు. కనుక ప్రభుత్వం తన మొండివైఖరిని విడనాది సమస్యను పరిష్కరించాలని అయన డిమాండ్ చేశారు.

స్టీల్ సిటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ఒకపక్క ప్రభుత్వం చర్చలు జరుపుతూనే "ఎస్మా"ను ప్రయోగించి సమ్మెను అణిచివేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అయన అన్నారు. ప్రజల యొక్క సంపూర్ణ మద్దతు తో ఐక్యంగా పోరాడుతున్నారని అయన అన్నారు. సంక్రాంతి లాంటి పెద్ద పండుగల్నుకూడా తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని అయన వివరించారు. పట్టుదలతో రాజకీయలకతీతంగా పోరాడుతున్న పీరికి మద్దతుగా ఆర్థిక సహాయం అందించడం మనందరి బాధ్యత అని అయన వివరించారు. ఆ దిశగా స్టీల్ కార్మిక వర్గం సంఘీభావ నిధికి తమ వంతు సహకారం అందించాలని అయన కోరారు.

స్టీల్ సిటియు అధ్యక్షులు నైటి దాస్ మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్ను రద్దు చేశారని అయన అన్నారు. పీరిలో ఎక్కువమంది ఒంటరి మహిళలు, ఎస్.సి, ఎస్. టి, వెనుకబడిన తరగతులకు చెందిన పేదలే ఉన్నారని అయన వివరించారు. సుప్రీంకోర్టు తీర్పులను కూడా విస్మరించి ప్రభుత్వం మొండిగా వ్యవహరించడాన్ని అయన తీవ్రంగా తప్పుపట్టారు. పీరి పోరాటం విజయవంతం కావాలని రాష్ట్ర కార్మిక వర్గం అంతా కొరుకుంటున్నారని, పీరి పోరాటానికి మద్దతుగా నిలుద్దామని అయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో స్టీల్ సిటియు ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టి వి కె రాజు, యు వెంకటేశ్వర్లు, గంగాధర్, కృష్ణమూర్తి, బి మహేష్, కె సత్యనారాయణ, వి డి వి పూర్ణచంద్రరావు, బి మురళి, మోహిద్దిన్, డి ఎస్ వి శ్రీనివాస్, బి ఎన్ మధుసూదన్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

లెనిన్ శత వర్ధంతి సభలను జయప్రదం చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): శ్రామిక వర్గ విప్లవ నేత, 20వ శతాబ్దపు గొప్ప మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సందర్భంగా జనవరి 21 నుండి ప్రారంభమై సంవత్సరం పొడవునా వివిధ రకాల కార్యక్రమాలు జరుగుతాయి. అందులో భాగంగా జనవరి 21న జిల్లా వ్యాప్తంగా వర్ధంతి సభలు జరపాలి సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది. కమ్యూనిస్టు అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రగతిశీలవాదులు, ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని నివాళి అర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రామిక వర్గ రాజ్యం సోవియట్ యూనియన్ను సాధించిన ఘనత లెనిన్ నాయకత్వానికి దక్కుతుంది. కష్టపడి సంపద సృష్టించే వర్గాలు-శ్రామికులు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు, వృత్తి దారులు-శరీతరులకే సంపదపై అధికారం ఉండాలని, అలాంటి వారికే రాజ్యాధికారం కావాలని పోరాడారు. అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేశారు. అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని ఆయన ఆచరణలో రుజువు చేశారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ దశలో ప్రజల సంపద కార్పొరేట్ పాలవుతున్న కాలంలో లెనిన్ ఆవశ్యకత మరింత పెరిగింది.

భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని లెనిన్ గట్టిగా బలపరిచారు. సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆనాటి సామాజిక ఉద్యమాలని ఆయన ప్రత్యేకంగా గమనలోకి తీసుకున్నారు. ఇంత దూర దృష్టి కలిగిన మహా నాయకుడు శత వర్ధంతిని జరుపుకోవడం మన అందరి బాధ్యత. యువత బంగారు భవిష్యత్తుకు దారీ చూపే భారతదేశ అద్యున్నతికి లెనిన్ సిద్ధాంత మార్గదర్శకం అవుతుంది. మార్క్స్-ఏంగెల్స్ తరువాత మార్క్సిస్టు మహాసాధ్యాయునిగా చరిత్రలో చిరస్థానం సంపాదించుకున్నారు. ప్రజలందరూ ఈ సందర్భంగా జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు పై సుప్రీంలో తాజా విచారణ

ఏపిలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ కేసులు వెంటాడుతున్నాయి. స్కిల్ కేసులో 53 రోజులు రిమాండ్ ఎదుర్కొన్న చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు పైన ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీని పైన విచారణ మొట్టమొదటి సుప్రీంకోర్టు చంద్రబాబు తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు.

సుప్రీంలో విచారణ

చంద్రబాబుకు స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీఐడీ సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు దేశం విడిచి వెళ్లటంలో చంద్రబాబు పాత్ర ఉందని సీఐడీ ఆరోపించింది. చంద్రబాబుకు బెయిల్ మంజూరు సమయంలో హైకోర్టు కీలక అంశాలను పరిగణలోకి తీసుకోలేదని సుప్రీంలో దాఖలు చేసిన పిటిషన్ లో వివరించింది. హైకోర్టు మినీ ట్రయల్ నిర్వహించడంతోపాటు, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పూర్తిగా పొరబడిందని పేర్కొంది. తీర్పులో పేర్కొన్న అంశాలన్నీ రికార్డులకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపింది.

ఏపీ ప్రభుత్వం అభ్యంతరం

స్కిల్ కేసులో చంద్రబాబు అక్రమంగా సృష్టిస్తున్నందున బెయిల్ మంజూరు చేయొద్దని పిటిషన్ వేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు తీర్పులో పేర్కొన్న అంశాలన్నీ రికార్డులకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపింది. ఈ పిటిషన్ పైన సుప్రీం విచారణకు స్వీకరించింది. ఈ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు. దీంతో ఫిబ్రవరి 12వ తేదీకి కేసును వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. తాజాగా స్కిల్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లో 17ఏ అంశం పైన దిస్సభ్య ధర్మాసనంలో వినాల్సిఫాయిలు వ్యక్తం అయ్యాయి. రిమాండ్, ఎసెఐఆర్ గురించి ఎక్కడా న్యాయస్థానం అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. సీజేఐకు కేసు రిఫర్ చేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది.

ఫిబ్రవరి 12కి వాయిదా

సుప్రీం ప్రధాన న్యాయమూర్తి ఈ కేసు విచారణ పైన ప్రత్యేకంగా బెంచ్ కు రిఫర్ చేయాల్సి ఉంటుంది. బెంచ్ ఖరారు అయిన తరువాత ఇప్పటి వరకు ఈ కేసుకు సంబంధించిన దాకుమెంట్లు పరిశిలించటంతో పాటుగా 17ఏ పైన వాదనలు వినే అవకాశం ఉంది. అయిదుగురు సభ్యుల ధర్మాసనం కు ఈ కేసు కేటాయించే అవకాశం ఉందని చెబుతున్నారు. అక్కడ విచారణ తరువాత చంద్రబాబు 17ఏ అంశం పైన సుప్రీం లో సుస్పష్ట వచ్చే అవకాశం కనిపిస్తోందది. దీంతో, ప్రస్తుతం స్కిల్ కేసులో బెయిల్ పైన ఉన్న చంద్రబాబు కు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ పైన ఫిబ్రవరి 12న విచారణ జరగనుంది.

గుళ్ళాట పేకాట రాయుళ్లుపై కేసులు నమోదు చేసిన పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది జనవరి మధ్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.అనకాపల్లి జిల్లా ఎస్పి .మురళీకృష్ణ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు దాడులు నిర్వహించి మొత్తం 12 కేసులు నమోదు చేశారు. వీటిలో 5కేసు, బల్లాట తదితరాలపై 6 కేసులు నమోదు చేసి, 18 మంది నిందితులను అరెస్టు చేసి, రూ.33,540/- నగదు సు మరియు కోడిపందాల పై దాడులు నిర్వహించి 6 కేసులు నమోదు చేసి, 17 మందిని అరెస్టు చేసి, 16 పందెం కోళ్లు, రూ.4,510- నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 16 మందిపై కేసులు నమోదు చేశారు.

బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 59 మంది పై కేసులు నమోదు చేశారు.

జిల్లా పోలీసులు, సెబ్ ఆధికారులు దాడి చేసి, 10 కేసులు నమోదు చేసి, 10మంది నిందితులను అదుపులోనికి తీసుకొని, 21 లీటర్ల అక్రమ మద్యం, 3 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 400 లీటర్ల బెల్లం పులుపును పోలీసులధ్వంసం చేశారు.

షుగర్ ఫ్యాక్టరీ క్వార్టర్స్ లో మద్యం వ్యాపారం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లి వీపీ రమణ సహకార చక్కెర కర్మాగారం ఎం.డి ఫ్యాక్టరీ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని 'షేర్ హోల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొర్లి మోది నాయుడు విమర్శించారు. ఫ్యాక్టరీ ఆవరణలో ఎం.డీ. ఒక ప్రభుత్వ అధికారిలా వ్యవహరించకుండా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ క్వార్టర్స్ కేంద్రంగా అక్రమ మద్యం వ్యాపారం, ఇటుక బట్టీలు, శాశ్వత నిర్మాణాలు, మరెన్నో అక్రమ వ్యాపారాలు సాగుతున్నా ఎండీ చూసీచూడనట్టు వ్యవహరిస్తూ తన వంతుగా సహకారం అందిస్తున్నారనిఆరోపించారు. ఈ విషయమై తాను ఎండీని ఫోన్లో సంప్రదించగా.. నిర్లక్ష్యంగా మాట్లాడినట్టు మోది నాయుడు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై హైకోర్టుకు వెళ్లనున్నట్టు చెప్పడంతో ఎం.డి. తనతో దురుసుగా మాట్లాడారంటూ చెప్పారు. మాకూ లాయర్లు ఉన్నారు, వారు చూసుకుంటారంటూ సమాధానం ఇచ్చారని చెప్పారు. అలాగే ఈ వ్యవహారంలో ఫ్యాక్టరీ యాజమాన్యం, సిబ్బంది మొనం వెనుక వారి ఆర్థిక ప్రయోజనాలు దాగి ఉన్నాయని సందేహం కలుగుతోందని మోది నాయుడు అన్నారు. రైతులకు సంబంధించిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా ఇంత నిర్లక్ష్యం తగదన్నారు.

సమగ్రంగా ఓటరు జాబితా రూపకల్పన చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల్లో.. జిల్లాలో మూడు సంవత్సరాలు పూర్తిచేసిన అధికారులు, లేదా ఈ ఏడాది జూన్ 30 లేదా అంతకుముందు 3 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఉద్యోగులను మరో జిల్లాకు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2024, పెండింగ్ దరఖాస్తులు, పోలింగ్ కేంద్రాలలో వసతులు , శాశ్వత ఉద్యోగుల సమాచార సేకరణ, ఉద్యోగుల బదిలీలు వగైరా సమాచారంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం జిల్లా కలెక్టర్లతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఈ నెల చివరి నాటికి బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఎన్నికల విధులు కొరకు శాశ్వత ఉద్యోగుల సమాచార సేకరణ చేయాలని ఆదేశించారు. ఈనెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏజన్సీలకు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కేంద్రాలుగా ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి పెండింగ్ ఫారాలు లేకుండా తగిన చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేస్తామని వివరించారు. ఎన్నికలకు సరిపడా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని చెప్పారు. ఏడజ్యూడి ఓటర్లకు సంబందించిన వివరాలను ఈ.ఆర్.ఓలతో మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అనవరమైన ఎన్నికల పరిశీలకులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విషయమై చర్యలు చేపట్టినట్లు వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఈఆర్ఓలు, సహాయ డిఐఓ పాపి, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ , ఎన్నికల డీటిలు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే బిజెపి రావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ రాంకుమార్ బిజెపి కార్యాయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడారు.

ఈ రాష్ట్రాని అభివృద్ధి పథంలో ముందు తీసుకెళ్ళే పనిలో బీజేపివుంటే, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ దొపుకోవడం దాచుకోవడం పనిలో వుందని అన్నారు. బీజేపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి విశాఖపట్నం నుస్థార్ట్ సిటి చేసి అన్ని విధాల అభివృద్ధి చేసి కావాల్సిన వనరులు అందిస్తుందని చెప్పారు. గిరిజన , పెట్రోలియం యూనవర్సిటిలతో పాటు IIMలు. ఆనందపురం నుండి అనకాపల్లి బైపాస్. భోగాపురం airport కు 6lane హైవేలు, 400 bed ESI ఆసుపత్రి. వందే భారత్, అమృత్ , డబుల్ డెక్కర్ రైల్వ ప్రవేశ పెట్టారు.

కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే జోన్ కట్టడానికి స్థలం చూపించలేని పరిస్థితిలో వుందని ఎద్దివా చేశారు.

డిసెంబర్ నెలలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ విశాఖ పర్యటనలో మీరు క్లియర్ లాండ్ చూపిస్తే వెంటనే వచ్చి జోన్ ఆఫీసు కోసం కొబ్బరికాయ కొడతామని చెప్పారు. 15 రోజుల్లో క్లియర్ చేస్తామని కమిషనర్ సమాదానం ఇచ్చారు. నెల దాటినా ఎటువంటి చర్య లేదు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని అన్నారు.

ఇటువంటి అభివృద్ధి సంబంధిన వాటిపైన ముఖ్యమంత్రిగారు శ్రద్ధ పెట్టకుండా వారి ఎమ్మెల్యేలను అసెంబ్లీ ట్రాన్స్ఫర్ పనిలో వున్నారు. ఇటువంటి ఎన్ని చేసినా ఉపయోగం లేదని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని దానికి మేమే ప్రత్యామ్నాయం అని అన్నారు. ఇవన్నీ గమనించి కేంద్రంలో మోడీకి మరొక్కసారి, రాష్ట్రంలో మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

నిన్న అన్నమయ్య కలెక్టర్ సస్పెన్షన్ వెనక మా జాతీయ కార్యదర్శి సత్యకుమార్ గారు 2021 లో చేసిన ఈసీకి చేసిన కంప్లైంట్ ఆధారం అని, సదరు కలెక్టర్ లాగిన్‌వివరికి ఇచ్చారో, ఎన్ని fake idలు చేసారో కూడా బయట పెట్టాలని బిజెపి డిమాండ్ చేస్తుంది.

ఈ ప్రెస్‌మీట్‌లో జిల్లా అధ్యక్షులు రవీంద్ర రెడ్డి, జిల్లా మీడియా అధికార ప్రతినిధులు వెన్న శ్రీరామ్మూర్తి, సేనాపతి మహేష్ పాల్గొన్నారు.

కులగణన ప్రక్రియను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): కులాలవారీ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకోవటం, సముచిత విధాన నిర్ణయాలు ప్రవేశపెట్టే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రక్రియలో భాగంగా జిల్లాలో శుక్రవారం చేపట్టిన సర్వే చురుగ్గా సాగింది. విశాఖపట్టణం జిల్లా పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆయా సచివాలయ సిబ్బంది, ఇతర విభాగాల ఉద్యోగులు భాగస్వామ్యమై డిజిటల్ మోడ్ విధానంలో ప్రజల నుంచి వివరాలు సేకరించారు. కులగణన ప్రక్రియను జాయింట్ కలెక్టర్ కె.ఎన్. విశ్వనాథన్ పర్యవేక్షించారు. స్థానిక పందిమెట్ట ప్రాంతంలో దసపల్లా హిల్స్ సచివాలయ పరిధిలో జరిగిన సర్వేను పరిశీలించిన ఆయన డిజిటల్ రూపంలో వివరాలను సేకరించే తీరును గమనించి పలు సూచనలు చేశారు. ప్రక్రియను సమర్థవంతంగా సజావుగా నిర్వహించాలని పక్కా వివరాలను సేకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందితో పాటు పలు గృహాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్ స్థానిక ప్రజలతో మాట్లాడారు.

పర్యటనలో ఆయన వెంట జోనల్ కమిషనర్ శివప్రసాద్, డీఎల్డీవో పూర్ణిమాదేవి, ఇతర ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ.. తెదేపా

నక్కపల్లి, (విశాఖ సమాచారం): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో తెదేపా నాయకులు వైకాపా పాలనకు బుద్ధి చెప్పాలని ఇసుక నుంచి మొదలు అన్ని దోచుకొని నిత్యావసర వస్తువులు ధరలు పెరిగాయని ఉచితములు అని చెప్పి 20సంవత్సరాలు వెనుక కు వెళ్లిపోయామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పెనెట్టి వెంకటేష్ అన్నారు. దేవవరంలో బాబు షూరిటీ భవిష్యత్తు గారంటీ కార్యక్రమం నిర్వహించారు జగన్ పాలనలో కష్టాలు మాత్రమే ప్రజలకు పంచారన్నారు. టిడిపి జనసేన కూటమితో మంచి రోజులు వస్తాయి అన్నారు. మనం సీఎం ను చంద్రబాబు ను చేసి అభివృద్ధికు మన ఓటు ను నద్దియినియోగం చేసుకొవలన్నారు తెదేపా బీసీ సెల్ జల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణ రావు, మాజీ మండలధ్యక్షులు దేవర సత్యనారాయణ, కొరిమి సూర్య గణేష్, మీసాల బాబులు, బత్తుల రమణ బాబు, తాతబ్బాయి, కె.రాజు, క్రిను, రాము, రామకృష్ణ, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676